THE ANDHRA PATRIKA - MADRAS.

ఆదర్శ ప్రవర్తనమే వాస్తవమైన సంస్కృతి: సాంస్కృతిక స్వేచ్ఛాసభలో రాజాజీ ఉద్బోధ
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 164 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

అక్టోబరు 1 ఆంధ్రప్రభుత్వ కార్యాలయం

ఆంధ్ర బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

రాష్ట్రపతి అంగీకార ముద్రే తరువాయి: హోంమంత్రి కట్జూ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 రాజ్యసభ కృష్ణాష్టమినాడు చర్చ ప్రారంభించిన ఆంధ్రరాష్ట్రి బిల్లును నేడు, వినాయక చతుర్థినాడు, మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు ఎట్టిమార్పులు, చేర్పులూ లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించింది.

భారత హోంమంత్రి డాక్టర్ కైలాసనాథ కట్జూ "శుభమస్తు; సకలైశ్వర్య సిద్ధిరస్తు సమస్త సన్మంగళానిభవంతు." అని ఆంధ్రరాష్ట్రాన్ని ఆశీర్వదించారు.

ఇక 18 రోజులలో అక్టోబరు 1-న ఆంధ్రరాష్ట్రం అవతరించనున్నది.

సీమ జాతి జాబితాలో మరికొన్ని వైద్య, ఇంజనీరింగు కళాశాలలను చేర్చాలని పరకాల ప్రతిపాదించారు కట్జూ అట్లా నిర్బంధించదగదనీ, అటువంటి మద్రాసులోని పంథాలలో మిగతా రాష్ట్రాలకంటే ఆంధ్రకే ప్రాధాన్యమిస్తారనీ అన్నారు. పరకాల తీరస్కరించబడి బిలంధన ఆమోదింపబడింది

పిమ్మట బిల్లు చర్చకుగాను సుందరయ్యగారు 'భాషా రాష్ట్రాల నిర్మాణానికి తొలి అడుగులు', అన్న మాటలను అందులో చేర్చాలని కోరుతూ ఒక పరకాల ప్రతిపాదించారు ఆ మాటలు శీర్షికలో వుండరాదని కట్జూ తెలిపినందాదట పరకాల తిరస్కరించబడింది

పిమ్మట కట్జూ బిల్లును తృతీయ పఠనానికి ప్రతిపాదించారు సి జి కె రెడ్డిగారు ప్రభుత్వం మిగతా భాషా రాష్ట్రాలను కూడా త్వరలో ఏర్పాటు చేయాలన్నారు అఖిలభారత పరిమార్చు నిర్ణాయక సంఘం చేసే సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించి తీరాలనీ, ఏ పలుకుబడేగల రాజకీయపక్ష అభిప్రాయానికి సందిగ్ధరాదనీ అన్నారు ప్రత్యేకోద్యోగిగా పనిచేసినవారిని గవర్నరుగా నియమించే ఆచారం కొనసాగరాదన్నారు.

ఎన్. జి రంగా గారు భాషా రాష్ట్రాల కోరిక పారీలకు సంబంధించిందే కానీ, ప్రజలకు సంబంధించిందనీ, ఇక కర్నాటక, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు

పుచ్చలపల్లి సుందరయ్యగారు విశాలాంధ్ర స్థాపనకై తెలంగాణా కృషి కొనసాగిస్తుందన్నారు. ఆంధ్రలో ప్రజారాజ్య స్థాపనతో తెలంగాణ ప్రదేశం శిథిలమైపోగల జీవగడ్డ అయి వర్ధిల్లుతుందన్నారు

కోటంరాజు రామారావు గారు భాషారాష్ట్రాల దేశైక్యతకు దోహదం చేస్తుందన్నారు విశాలాంధ్ర తప్పక ఏర్పడుతుందంటూ, ఆంధ్ర రాష్ట్ర స్థితిపడి, పురోభివృద్ధి చెందుగాక ప్రకాశం, రంగా, సంజీవ రెడ్డిగార్లు ఏకం కావాలన్నారు ఆంధ్రరాష్ట్రం రావడం ఆలస్యం అయిందంటే అందుకు కారణం ఆంధ్ర నాయకత్వ అసమర్థతే అన్నారు.

కిట్టూ సమాధానం

హోంమంత్రి కట్జూ చర్చకు సమాధానమిస్తూ నూతనరాష్ట్ర అవతరణమే కాక, చర్చలో ఆంతా సక్కగా జరిగిందనట్లు దీనితో దేశైక్యతకు దోహదం కలగనుండటంకూడా తమకు సంతోషం కలిగిస్తోందన్నారు ఆంధ్రులు కోపిష్ఠులు, ఆవేశపరులు, ఉద్రేకపరులు అయితే కావచ్చు కాని దేశస్వాతంత్ర్య పోరాటంలో వారు సుశిక్షితసైనికులుగా పనిచేశారు ఇంతవరకూ వారు తమ లక్ష్యసాధనకై వినియోగించిన సర్వశక్తిసామర్థ్యాలూ ఇకమీదట వారి రాష్ట్రాన్ని కాక, యావద్దేశాన్ని పునర్నిర్మించేందుకు వినియోగపడగలవని ఆశిస్తున్నాను ఆంగ్లరాష్ట్రం పాధన తేవ ప్రతాలమే పని ఏ ఒక వ్యక్తోగాప్ప చెప్పకోవడం వల్ల ప్రయోజనమేమీ లేదు నిజానికి ప్రజల కృషివల్ల ఏర్పడుతోంది ప్రతివారూ జాతీయోద్యమం కృషి చేశారు కొందరు అవకూరాన కూడా కృషి చేశారనుకోండి కాంగ్రెస్ ఈ పని దాన్ని ఆరంభించింది జాతి సన్నదూ వ్యతిరేకించలేదు. అయితే అఖిలభారత పరిమార్చు నిర్ణాయకసంఘ

(2 వ పేజీ చూడుడు)

కొరియా రాజకీయసభ

సమితి తీర్మానానికి పెకింగ్ నిరాకరణ

హాంకాంగ్, సెప్టెంబరు 18 కొరియా రాజకీయ సమాధాన సమితిలో ఎనభైఒకటి పాల్గొనాలో విశ్వేశిస్తూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసభ ఇటీవల చేసిన తీర్మానాన్ని పరిపాలనా అంగీకరించడమే ప్రధానమైన ఎజండా అని సమితి కార్యదర్శి హామర్ షెల్డ్ కు తెలియజేశారు

విదేశ వ్యవహారాలపై ప్రజాసభ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: సెప్టెంబరు 17 వ తేదీ నాడు పార్లమెంటు ప్రజాసభలో విదేశాంగ వ్యవహారాలపై చర్చ ప్రారంభమయ్యే చర్చను ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తారు.

విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం

డా॥ పట్టాభి, గాడ్గిల్ ప్రభృతుల శుభాకాంక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 13 విశాలాంధ్ర మహాసభ కార్యవర్గం సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతనాధీనంలో ఇవాళ ఇక్కడి సమావేశమయింది.

సమావేశం జయప్రదంగా జరగాలని కోరుతూ మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టరు పట్టాభి సీతారామయ్య, పార్లమెంటు సభ్యుడు యశ్ బి గాడ్గిల్, ముద్రాసు విద్యామంత్రి డాక్టరు మల్లవరపు వెంకటకృష్ణరావుగార్లు సందేశాలను పంపారంభించి పనే చదివి వినిపించారు. "ఈ ఆంధ్రరాష్ట్రాన్ని పొందిందానికి మనకు అప్పుగా 40 ఏండ్లు పట్టింది. కాని ఇది యింకా ఆంధ్రరాష్ట్రం కాలాపు చిత్రప్రతిమాత్రమే అసలు సీమలు ప్రతి యింకా మిమను మంచి బయటపడవలసివుంది అందుకు కొంతకాలం పడుతుంది కాని యీ లోపల ఈ విషయమై ఎన్నో విధరాలు పరిశీలింపవలసివుంది ఇందుకు సంబంధించిన సమస్యలను ఒక్క భాషాధారద్వేషమాత్రమే కాక వ్యవహార, పరిపాలన, ఆర్థిక, పారిశ్రామిక దృక్పథాలదృష్ట్యాకూడ చూడవలసి వుంది ఇవన్నీ మీరు తప్పకుండా సమస్సులో పెట్టుకొనే వుంటారని నా విధాలా సమర్థులైన మీ పెద్దలు మార్గదర్శిత్వంతో మీరు త్వరలోనే అనుకొన్న ఫలితాలు తప్పకుండా సాధింపగలరు తారని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను" అంటూ పట్టాభి సీతారామయ్యగారు తమ సందేశంలో తెలియజేశారు

తెలుగుమాట్లాడే ప్రాంతాలన్నీ ఒక్క రాష్ట్రం కిందికి చేరిపోగల సుదినం అతి దూరంలో లేదన్న ఆశాభావాన్ని గాడ్గిల్ గారు తమ సందేశంలో వెల్లడించారు

అధ్యక్షోపన్యాసం

సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇలా ఉపన్యసించారు:

"ఇప్పుడేర్పడుతున్న ఈ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం లక్షా నుప్పయి వేల చదరపుమైళ్ళ ప్రాంతంగలిగి, మూడున్నరకోట్ల జనాభాతో రాజధానే విశాలాంధ్ర నిర్మాణానికి మొదటిమెట్టు హైదరాబాదు నిచ్చి త్తి యున్న, తెలంగాణాతో మ్మిళితజిల్లాలనూ నూతన ఆంధ్రరాష్ట్రంలోకి కలిపి వేయడమూ ఆ ఆశయసిద్ధికి చాలా ఆత్మీయపరం ఈపనికి పూనుకోవడంతో భారత ప్రభుత్వానికి ఎనరయ్యే ఆటంక మేమీ వారు కనబడడం లేదు హైదరాబాదును విభిజనచేసి, సంయుక్త కర్ణాటక, ఐక్యమహారాష్ట్రాల స్థాపనకు పంథాదానంలోని కర్ణాటకులన్నా, మహారాష్ట్రులన్నా ఈ డచాలా ఆదుర్దా చూపుతున్నారు

(2_వ పేజీ చూడుడు)

రాజ్యసభ ప్రజాసభ ఆమోదించిన బిలును యథాతథంగా, మార్పుచేర్పు లేమీ లేకుండా, ఆమోదించినందుకు ఇక ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు వారు ఆమోద ముద్ర వేయటంతో బిల్లు చట్టమై అందులోని కొన్ని నిబంధనలు వెంటనే నున్నూ, మిగతావి అక్టోబరు 1 నుంచీన్నీ అమలులోకి వస్తాయి

పార్లమెంటు ఉభయ సభలలో బిలుపై చర్చలు పూరాగా ఒకమారం రోజులు జరిగాయి రాజ్యసభలో అభిన్న పక్షసంతరం బిల్లును ఓటుకు పెట్టినప్పుడు సభలో అన్నిపక్షాల వారూ దీర్ఘహర్షధ్వానాలతో ఆమోదం తెలిపారు.

ఇవ్వాళ ముందు 7-వ నిబంధన, 7-వ షెడ్యూలుపై చర్చ కొనసాగింది వీటికి పుచ్చలపల్లి సుందరయ్యగారు చాలా పరకాలను ప్రతిపాదించివున్నారు టి ఎస్ పట్టాభిరామన్ విడిపోగోరేవారికి పరిహారాలివ్వాలనీ, పైగా ఇప్పుడిట్టిది చేస్తే, ఇందువల్ల ఒకవారి యేప్పుడి, హైదరాబాదును విడిగోటిపప్పుడు ఆంధ్రులే మహారాష్ట్రులకు, కన్నడులకు పరిహారాలివ్వవలసి వస్తుందనీ అన్నారు హోంమంత్రి

'కట్జూ పంతులు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: రాజ్యసభలో ఇవ్వాళ ఆంధ్రబిల్లుపై చర్చ సందర్భంలో తమిళసభ్యుడు టి ఎస్ పట్టాభిరామన్ ఆక్షేపాన్నుల సందర్భంలో హోంమంత్రి కట్జూ ఆంధ్రులు పట్టుదాలా పొదార్యం చూపారనీ, ఇందుకు కృతజ్ఞతగా ఆంధ్రులు పొట్టి శ్రీరాములు గారి శిలా విగ్రహం పక్కనే కట్జూ శిలావిగ్రహం నెలకొల్పగలరనీ, అప్పుడే వారాయనను 'కట్జూ పంతులు గారు' అని అంటున్నారనీ చలోక్తిగా అన్నాడు

కట్జూ ఈ చర్చకు సమాధానమిస్తూ ఈ నిబంధనలవల్ల చెప్పరాని పనం వాటిల్లుతుందంటున్నారు కాని పరిశీలించి చూస్తే ఆపద్దం కోటిన్నర రూపాయలు మాత్రమేనని తేలిందనీ అన్నారు ఈ విషయంలో ప్రత్యేక కరుణకు అవకాశం ఆంధ్రప్రభుత్వం తమ ఉద్యోగులచే ఈ విషయం పరిశీలించి, తమ వాదాన్ని సిద్ధంగేసుకొని, మద్రాసు ప్రభుత్వంతో సమరసమైన పరిష్కారానికి ప్రయత్నించవచ్చు పరిష్కారం సుదరకపోతే న మ్రపతికి నివేదించవచ్చు కనుక యీ పరకాలను వన్నీ తిరస్కరించి, నిబంధనలను ఆమోదించగోరుతున్నాను అని కట్జూ అన్నారు ఆమీదట ఆయన కోరిన ప్రకారం ఆ నిబంధనలు ఆమోదింపబడినాయి తర్వాత 9 వ షెడ్యూలు చర్చ జరిగింది దీనికి పుచ్చలపల్లి సుందరయ్యగారు చాలా పరకాలను ప్రతిపాదించివున్నారు టి ఎస్ పట్టాభిరామన్ విడిపోగోరేవారికి పరిహారాలివ్వాలనీ, పైగా ఇప్పుడిట్టిది చేస్తే, ఇందువల్ల ఒకవారి యేప్పుడి, హైదరాబాదును విడిగోటిపప్పుడు ఆంధ్రులే మహారాష్ట్రులకు, కన్నడులకు పరిహారాలివ్వవలసి వస్తుందనీ అన్నారు హోంమంత్రి

పాఠశాలలు, ఇతరసంస్థలుకూడ పాటించాలని త్రివేదీ సలహా సంఘం నిర్ణయం

కర్నూలు వెళ్లే ప్రభుత్వోద్యోగులకు రెండు నెలల జీతం 'అడ్వాన్సు'గా ఇచ్చే సూచన

మదరాసు, సెప్టెంబరు 18: ఆంధ్రులందరికీ పర్వదినమైన ఆంధ్రరాష్ట్రి అవతరణ దినోత్సవమునాడు అక్టోబరు 1 వ తేదీన ఆంధ్రరాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నిటికిన్నీ, పాఠశాలలన్నిటికినీ, ఇతర సంస్థలకు ప్రభుత్వం వారు సెలవుదినముగా ప్రకటించడానికి త్రివేదీ సలహా సంఘంవారు నిశ్చయించారు

ఆంధ్ర సెక్రటేరియట్, శిబ్బంది, ఇన్ స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు, పి డబ్ల్యు డి. (విద్యుచ్ఛక్తిశాఖ మినహా) సిబ్బంది 25 నుంచి కర్నూలులో పనిచేయడానికి సిద్ధంగా వారలేనని తెలియజేయబడినట్లు తెలుస్తోంది. రేపటి పెట్టుండిలో దొరికిన ఆంధ్ర సెక్రటేరియట్ లోను, ఇతర కార్యాలయాల్లో పనిచేయాలో ప్రభుత్వంవారు ఉత్తర్వులు పంపిస్తారు

1564 మంది ప్రభుత్వసిబ్బంది కర్నూలుకు తరలవలసివుంటుంది ఈ ప్రభుత్వసిబ్బందికి రెండు నెలలజీతము అడ్వాన్సుగాయిచ్చి, 18 మాసాలో రాబట్టడానికి త్రివేది సలహా సంఘం వారు నిశ్చయించారని తెలుస్తోంది ఇదిగాక ప్రయాణఖర్చులు బత్తాలిస్తారు. సెప్టెంబరునెల జీతాన్ని 30 వ తేదీన ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నవి

ఆంధ్ర సచివ సెక్రటేరియట్‌కు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే బిల్లు మున్నగు పరికరాల సందర్భంలో ఆంధ్రవ్యవహారాల ప్రత్యేకోద్యోగి సి. ఎం. త్రివేదిగారు ఇవాళ మద్రాస్ ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారి గారిని కలుసుకుంటున్నారని తెలుస్తోంది

ఆంధ్ర ఇంజనీరింగ్ శాఖ

మద్రాసు, సెప్టెంబర్ 12 ఆంధ్రరాష్ట్ర పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటుకు ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు ఒకరు ఇరిగేషనుకు మరికొకరు భవనాలు రహదారులకు వుంటారు.

ఉడిపి అనందరావుగారిని ఆంధ్రరాష్ట్రానికి చీఫ్ ఇంజనీరుగా విడుదల చేయుటకు మద్రాసు ప్రభుత్వమువారు అంగీకరించినందున శ్రీ పెనరిక్ గారి పదోండో చీఫ్ ఇంజనీరుగా తీసుకోవలసిందని కేంద్రప్రభుత్వంవారు త్రివేది సలహాసంఘంవారికి సూచించారు అందువల్ల ఆంధ్రరాష్ట్రానికి పెనరిక్ గారిని భవనాల చీఫ్ ఇంజనీరుగా తీసుకొన్నారు

ఎల్ వెంకటకృష్ణ అయ్యరుగారిని కూడా ఇరిగేషను చీఫ్ ఇంజనీరుగా ఆంధ్రకు ఇచ్చుటకు మద్రాసు ప్రభుత్వమువారు ఒప్పుకోలేదనీ, ఆ విషయంలో అంగీకరించారనీ తెలుపోంది వెంకటకృష్ణయ్యరు గారిని కొంతికాలం కాంట్రాక్టుపై చీఫ్ ఇంజనీరుగా ఆంధ్ర రాష్ట్రానికి నియమించుకుంటారు

సూపరింటెండింగ్ ఇంజనీర్లు ఆంధ్రకు బల్గురు ఉంటారు అంగు మున్గురు ఆంధ్రులు ఒకరు ఆంధ్రేతరులు అందులో తుంగభద్రకు ప్రత్యేకం ప్రస్తుతం ఉన్నవారే ఉంటారు జి ఎ. వరదరాజారావు, పి శేషాచారం గారలు ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజనీర్లుగా ఉన్నారు ఇరోక ఆంధ్రుడికి ప్రమోషనుద్వారా ఈ ఉద్యోగం ఇచ్చారు

ఆంధ్రరాష్ట్రంలో 31 ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు 102 అసిస్టెంటు ఇంజనీర్లు 388 జూనియర్ ఇంజనీర్లుకూడ వుంటారు.

31 మంది ఎగ్జిక్యూటివు ఇంజనీర్లకు 16 మంది ఆంధ్రులువున్నారు. 10 మంది అసిస్టెంటు ఇంజనీర్లను ఎగ్జిక్యూటీవు-ఇంజనీర్లుగ ప్రమోటుచేస్తారు మిగిలిన 6 గురిని ఆంధ్రేతరులనుండి తీసుకుంటారు

కొలబడిన 102 అసిస్టెంటు ఇంజనీరకు ఆంధ్రులు 97 గురున్నారు మళ్ళీ 5 గురిని ప్రమోటు చేస్తారు

జూనియర్ ఇంజనీర్లు సూత్రపైజల్లుగ ఆంధ్రులు 545 గురున్నారు ఆంధ్రరాష్ట్రమునకు కొలబడిన 388 గురు పోను అదనముగవున్న 207 గురు మరికొంతకాలంవరకు తెంపరకీ ఎమర్జెన్సీ పనులలోనికి వుంచుతారు

భవనముల చీఫ్ ఇంజనీరు కార్యాలయంలో ఒక సూపరింటెండెంటు, ఒక సీనియర్ సూపరింటెండెంటు 5 గురు జూనియర్ సూపరింటెండెంట్లు 18 అప్పర్ డివిజన్ గుమాస్తాలు, 14 లోయర్ డివిజన్ గుమాస్తాలు, 8 సర్వేయర్లు, 12 డ్రాఫ్టుమన్ 8 సూపరవైజర్లు 4 గురు ప్రెసిడ్లు ఇద్దరు బ్లూ ప్రింటు మనుష్యులు వుంటారు ఇందులో మేజరు ఆంధ్రేతరుడుగవే వుం

(2 వ పేజీ చూడుడు)

భావే 69-వ జన్మదినోత్సవం

కూపదానానికి అధ్యక్ష, ప్రధానుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: ఈ నెల రాజఘాట్‌లో శుక్రవారం ప్రార్థనలతోబాటు ఆచార్య వినోబాభావే 69 వ జన్మదినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపారు ఈ ఉత్సవానికి అధ్యక్షుడు స్వయంగా హాజరైనారు ప్రారంభార్థకంగా అధ్యక్షుడు సందేశం పంపుతూ యిలా చెప్పారు: "భూమి యిచ్చినవారికి కనిష్ఠ సౌకర్యాలు కల్పించేలంతవరకు ఆచార్య భావే భూదానయజ్ఞం సంపూర్ణంగా జయప్రదమౌతుంది. కనుక నే అయన భూదానంతోపాటు సంపత్తి దానోద్యమం ప్రారంభించారు వ్యవహారానికి నీటి పరులు అవసరము. కనుక బావులు మున్నగు నీటి పదుపాయాలు కావాలి ప్రజలు విరివిగా కూపదానాలు చేస్తున్నందుకు సంతోషం కలుగుతున్నది భూదానోద్యమంతో పాటుగా పశ్చాత్తోద్యమంగూడా జయప్రదమవుతుందని విశ్వసిస్తున్నాను

ప్రధాని నెహ్రూ సందేశం

పాదచారిగా దేశమంతా తిరిగి ఆచార్య భావే ప్రజలకు సూతన చైతన్యం కలిగించారని చెప్పుతూ ప్రధాని నెహ్రూ ఈ క్రింది సందేశంపంపారు. 'భూదానయజ్ఞం సందర్భమునఆచార్య భావే ఎలుగెత్తి చెప్పిన మాటలు దేశమంతటా మారుమోగాయి అనేకులు

(2_వ పేజీ చూడుడు)

నిరుద్యోగ సమస్య

శ్రీ శ్రీప్రకాశ వుద్బోధ

బళ్ళారి, సెప్టెంబరు 12 విద్యాసంస్థలలో రోజురోజుకూ పెరిగిపోతూన్న నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి సహకరపడి వారి నిస్పృహతొలగించమని స్థానికపోస్టు వ్యాయవాదులను మద్రాసురాష్ట్రి గవర్నరు శ్రీ ప్రకాశగారు నిన్న పాయంకాలం కోరారు.

పోస్టు వ్యాయవాదుల సభలో ప్రసంగిస్తూ భారతీయ స్వాతంత్ర్య సమరంలో వ్యాయవాదుల పాత్రను గవర్నరు ప్రశంసించారు. ప్రజాస్వామిక స్వాతంత్ర్యం అమలులోకి రావడానికి ప్రముఖపాత్ర వహించినవారు వారేనని వ్యాయవాదులేనని చెప్పాలన్నారు విద్యాసంస్థలలో పెరిగిపోతున్న నిరుద్యోగసమస్యా పరిష్కారానికి వ్యాయవాదులు సహాయపడాలని సంఘం ఆశించడం సబబేనని గవర్నరు అన్నారు

కర్నూలులో ప్రభుత్వ ఉద్యోగి ఇంటదారుణమైన దోపిడీ

భార్యాభర్తలకు తీవ్రగాయాలు: మంగళసూత్రం సహా సర్వాభరణాలు దోపిడీ

కర్నూలు, సెప్టెంబరు 12 ఇక్కడి ఆంధ్రరాజధానికి అవసరమైన యేర్పాట్లు చేస్తున్న పి డబ్ల్యు డి సబ్ డివిజన్ సూపర్వైజరు శ్రీ సి అచ్యుత రామయ్యగారింట్లో గతరాత్రి బందిపోటు దొంగతనం జరిగింది అచ్యుత రామయ్యగారిని, ఆయన భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మగారిని, పొరుగున ఉన్న వ్యవసాయ శాఖోద్యోగి పి సుబ్బయ్యగారిని బందిపోటు దారులు తీవ్రంగా కొట్టారు ముగ్గుర్నీ గతరాత్రి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

అచ్యుతరామయ్యగారి భార్య మెడలోని మంగళసూత్రంతో పాటు సర్వ ఆభరణాలను, బట్టలు- సుమారు 1200 రూపాయల విలువగలవి-దొంగలు దోచుకొనిపోయారు

ఈ దొంగతనం గురించి యీ వివరాలు తెలుస్తున్నవి

శ్రీ అచ్యుతరామయ్యగారు, పరగగరావుపేటలో ఒక యింట్లో కాపురముంటున్నారు అర్ధరాత్రి వేళ, వారి తలుపుద స్వ డ వ డంవిని అచ్యుతరామయ్యగారు ఉలికిపడి లేచారు. మరుక్షణంలో తలుపులు పగులగొట్టుకొని దొంగలు లోపల ప్రవేశించారట. ముందు అచ్యుత రామయ్యగారిని కర్రలతో మోదారని, ఆ తరువాత, ఆయన భార్య మెడపట్టుకొని, ముఖం మీద కొట్టారని తెలుస్తున్నది. అచ్యుత రామయ్యగారి భార్యకు పళ్ళు రెండు విరిగిపోయినవి మెడలోని నెక్ లేస్, కాళ్ళ, దోచుకొని పోయారు. రెండు పెట్టెల వస్త్రాలు గూడా అపహరింపబడినవి, ఇంటిప్రక్కనే ఉన్న వ్యవసాయ శాఖోద్యోగి సుబ్బయ్యగారు యింకొకరు యీ గలభా విని బయటకు రాగా వాళ్లను గూడా మోదారు

ఐ పి సి 392 రిజర్వు చేసుకుని వారు చుట్టు ... న్నారు

కృష్ణానదిపై రెగ్యులేటర్ బ్రిడ్జిని త్వరలో నిర్మించవలసిన అగత్యం

రైల్వేడిప్యూటీమంత్రికిపార్లమెంట్ సభ్యులవినతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 పార్లమెంటులో ప్రజాసభలో ఆంధ్ర సభ్యులు శ్రీ కొత్తి రఘురామయ్య, శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ మంగళగిరి బాబావాసు, శ్రీ పసకొలుచిన్నబోటయ్య రైల్వేశాఖ డిప్యూటీ మంత్రిని కలుసుకొని కృష్ణానదిపై రెగ్యులేటరు బ్రిడ్జిని, రోడ్డును నిర్మించవలసిన అవసరాన్ని గూర్చి పేర్కొని వివేదనచేశారు

డిప్యూటీ మంత్రి శ్రీ వీరితో మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం విషయమును ఖర్చును కేంద్రానికి సంబంధించిన విషయమని బాధ్యత కాదని తెలియజేశారు

విశాఖపట్నం బర్మాషెల్ వల్ల ... లీకు ...

గోదావరిజిల్లాల విద్యార్థులు: విద్యాసంస్థలకు ప్రభుత్వాదేశం

మదరాసు, సెప్టెంబరు 18: తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలోని కాలేజీలు, సెకండరీస్కూళ్లను వరదవలన విడిచి వెళ్లవలసి వచ్చిన విద్యార్థులకు అరముఖీతంకోరకుండా ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లుఇచ్చుటకు విద్యాసంస్థల అధికార్లకు అధికారంఇస్తూ ప్రభుత్వం వుత్తర్వులు పంపింది అలాగే ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేటులో ఉదహరించిన లాగడ చదివిన స్కూల్లో కట్టనమీతాలను కోరకుండా చేర్చుకోవడానికూడా ప్రభుత్వం జారీచేసిన వుత్తర్వులో వుంది.

ఆంధ్రరాజధాని అర్బన్ & సబ్ కర్నూలు.

శ్రీ పండి

వేలము నోటీసు

రామచంద్ర ఆయిల్ మిల్స్, హిందూపురం 17-9-53

ఆయిల్ మిల్ ఒక లంకాషేర్ బాయిలర్ 26' × 7', 30 హెచ్ పి లాంగ్ పోక్ స్టీమ్ యింజను, ఒక క్రషర్, ఒక డైమండ్ యెస్ పెల్లర్లు 24 × 24 × 30 చేంబర్స్ ఒక సాఫిలర్ ప్రెస్ ఒక క్రాకర్ 5 K W డైనమో స్విచ్చిబోర్డుతోపాటు ఒక స్టీమ్ డెంక్ 1½" × 1½" పైపు ఫిటింగుతోపాటు ఒక కల్యాణి డెకార్టికేటర్, ఒక క్లీనింగుమిషను పాప్‌కార్న్, పుల్లీలు, మిగతా చిల్లర సామానులు ప్రస్తుతము ఫ్యాక్టరీలో ఉండబడినవి ఫ్యాక్టరీ విస్తీర్ణము 8 ఎకరములు లక్షమణులు వేయగల గడంగులు ఎన్ పెల్లర్ హాలు 800' × 400' విస్తీర్ణముగలది కంపౌండుతో పాటు పిబ్బంది ఉండుటకు 6 ఇండ్లు కొనదలచినవారు 15 వ తేదీ హిందూపురం పై ఫ్యాక్టరీలో చూడవచ్చును వివరములకు

యెలుకూరి వాసుదేవయ్యశెట్టి, వంజ్యాల

అబలసుధ

స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల కుసుమవ్యాధులకు చాల ప్రశస్తమైనది. అకాల బహిష్టు ఋతుక్రమము తొలగుట కాకపోవుట, లేక మిశ్రమముగా స్రవించుట, ఋతుశూల, యోనిశూల, పెడలు నొప్పులు, నడుమునొప్పులు, తలనొప్పులు, గుండెదడ, కాళ్లలాగుట, కన్నుపూలలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము వచ్చివట్లుండుట, పైత్యవికారములు, శిరోరుగ్ణము, అరుచి, బలహీనత, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది. వంధ్యా స్త్రీలు తప్పక సంతానవతులగుదురు. వీసా 1-కి రు. 8/- పోస్టేజి 1-0-0 ఇండియన్ మెడిసిన్ హౌస్ (24), లక్ష్మీటాకీస్ రోడ్డు విజయవాడ—2

కంపెనీ వాటాలపై ఎస్టేట్ డ్యూటీ విధించే షరతు

రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులకు విరుద్ధమని త్రివేదీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: ఎస్టేట్ డ్యూటీ బిల్లు క్లాజులపై ఈ వేళ చర్చ జరిగినప్పుడు సెషల్ డెమొక్రాటిక్ పక్షానికి చెందిన శ్రీ త్రివేదీగారు ఈ వేళ ప్రజాసభలో మరొక శాస్త్రీయ ఆక్షేపణ లేవదీశారు.

"భారత కంపెనీల చట్టము ప్రకారం స్థాపితమై, రిజిస్టరయిన ఏకాంత కంపెనీ సభ్యుడైనా ఈ చట్టం అమలులోనికి వచ్చినతరువాత మరణించి, ఈ మరణం విషయమై కంపెనీ ప్రధానాధికారులకు 18వ సెక్షను నిర్వచనానుసారం సంగతి తెలిపినట్లయితే, మరణించిన అతనికి గల వాటాలపై ఎస్టేట్ డ్యూటీ చెల్లించబడిందని లేదా చెల్లించబడుతుందని లేదా అతను పన్ను చెల్లించవలసరం లేదని కంట్రోలరునుండి సర్టిఫికేటు పొందినది కంపెనీవారు వాటాల మార్పును రిజిస్టరు చేయరూడదు" అని ప్రకరణము ఆర్థికశాఖామంత్రి ప్రతిపాదించారు. బిలులోని షరతువల్ల కలిగే యిబ్బందిని తగ్గించడానికిగాను ఆయన ఈ సవరణ ప్రతిపాదించారు. 'ఈ మరణం విషయమై కంపెనీ ప్రధానాధికారులకు, 18వ సెక్షన్ నిర్వచనానుసారం తెలిసినట్లయితే' అనే మాటలు అసలు క్లాజులో లేవు

ఈ సవరణ రాజ్యాంగ విధానానికి విరుద్ధమని శ్రీ త్రివేదీగారు ఆక్షేపించారు. 'ఆస్తి కలిగివుండే హక్కును రాజ్యాంగ విధానంగారంటీ చేస్తున్నది ఈ క్లాజు ఆ హక్కును తొలగిస్తున్నది' అని త్రివేదిగారు అన్నారు ఈ వాదాన్ని శ్రీ ఎస్ సి ఘటర్జీ సమర్థించారు

తన సవరణ దేశమునందలి వివిధ స్టాక్ ఎక్స్ఛేంజీల ఆమోదం పొందిందని ఆర్థికశాఖామంత్రి అన్నారు.

సోమవారంనాడు సభాధ్యక్షుడు నిర్ణయం చేస్తారు.

బోర్డు ఉత్తరువు మూలంగా ఉదయించిన ఏలా పాయింటు సైనా హైకోర్టుకు, లేదా సుప్రీంకోర్టుకు నివేదించడానికి సంబంధించిన క్లాజును సభ్యులు ఆమోదించారు

ఈ కొత్త క్లాజు సభ్యులు రెండు సవరణలు ఆమోదించారు

ఆ పాయింటును హైకోర్టు నివేదించాలని దరఖాస్తు పెట్టే వ్యక్తి చెల్లించదగిన ఋసుమును, పెంచిన సవరణ 500 రూపాయలనుంచి 100రూపాయలకు తగ్గిస్తున్నది

ఈ కేసు సుప్రీంకోర్టుకు నివేదించబడినట్లయితే హైకోర్టుకు నివేదిస్తే యింత ఋసుము చెల్లించాలో అంత ఋసుము చెల్లించాలని సవరణ నిర్వచిస్తున్నది

పన్ను వసూలు పద్ధతికి సంబంధించిన క్లాజుల పన్నిటికి సభ్యులు ఆమోదించారు

కంపెనీ వాటాలకు సంబంధించిన క్లాజుపై చర్చ అర్థరాత్రికాలముండే సభ సోమవారానికి వాయిదా పడింది

ప్రజాసోషలిస్టు బంధాలనుంచి ప్రకాశం గారి విడుదలకు పార్టీలో తీర్మానం

పార్టీ సభ్యుల సంతకాలు: నవ్యాంధ్రలో సుస్థిర ప్రభుత్వ స్థాపనకు సన్నాహం

మద్రాసు, సెప్టెంబరు 13: "నూతన ఆంధ్ర రాష్ట్రంలో సుస్థిరమైనట్టి సత్ప్రభుత్వము అవసరమైనందునను, పండితి జవహర్‌లాల్ నెహ్రూగారికి టంగుటూరి ప్రకాశంపంతులుగారికి జరిగిన సంభాషణలగూర్చి ప్రకాశంగారుచెప్పినది విన్నతరువాతనూ, ఆంధ్రరాష్ట్ర ప్రథమ ప్రభుత్వ స్థాపనను ప్రకాశంగారు జరిపించుటకు వీలుగా, ప్రకాశంగారిని పార్టీ బంధాలనుండి విడుదలచేస్తూ మద్రాసు శాసనసభలోని ఆంధ్రప్రజా సోషలిస్టుపార్టీ శాసనసభ్యులు తీర్మానిస్తున్నారు" అనేటటువంటి తీర్మానంపై మద్రాసు శాసనసభలోని ఆంధ్రప్రజా సోషలిస్టు శాసనసభ్యులు సంతకాలు చేస్తున్నారు

ఇంతవరకు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, విజయనగరంరాజా, నడింపల్లి రామభద్రరాజు, నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు, భూపతిరాజు సుబ్బరాజు, వి చిదానందం, బత్తెన రామకృష్ణారెడ్డి, పసల సూర్యచంద్రరావు, ప్రభృతులు దీనికి ఆమోదాన్ని తెలియజేసినట్లు తెలుస్తోంది

ఇవాళ ఎం. వెంకటసుబ్బారెడ్డిగారు ప్రకాశంగారిని చూసి మాట్లాడారు రాలేని పక్షంలోనుంచి బ్రాతపూర్వకమైన ఆమోదాన్ని తెప్పిస్తున్నారు

రేపుఉదయం ప్రజా సోషలిస్టు కార్యవర్గం ప్రకాశంగారి బసలో ఎనూ వేళమై ప్రకాశంగారి పార్టీ బంధాలనుండి విమోచన కలుగజేస్తుందని తెలుస్తోంది

ప్రకాశంగారు రేపు ఒక వంక శాసనసభ్యులనుండి, మరోవంక కార్యవర్గంనుంచి పార్టీ బంధాలనుండి విమోచన పుచ్చుకొని, ఆంధ్ర రాష్ట్రం ప్రభుత్వ నిర్మాణానికి ఖరారు చేస్తారు

ప్రకాశంగారితో శ్రీసంజీవరెడ్డి చర్చలు

మద్రాసు, సెప్టెంబరు 13: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు గతరాత్రి టంగుటూరి ప్రకాశంపంతులుగారిని వారి బసలో కలుసుకొని కాంగ్రెసు-ప్రజా సోషలిస్టుపక్షాల సహకారాన్ని గూర్చి మాటాడారు. ప్రస్తుతం చెప్పదగిన కమీటీలేదనీ, పంతులుగారూ, తాము, ఢిల్లీ వెళ్లాక వివరాలు ఖరారుగానవస్తు నని మూ ప్రతినిధి అడిగా నందేశ రెడ్డిగారు చెప్పారు

హైదరాబాదు, సెప్టెంబరు 12: గుంటూరు తాలూకా పండితాండ ప్రాంతపు మహాసభ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మాజీ కార్యదర్శి కందుల ఓబుల రెడ్డిగారి అధ్యక్షతనుండి ఆగస్టు 17వ తేదీ రాత్రి 8 గంటలకు ఇందూరులో జరుగుతుందని గుంటూరులోని పండితాండ్రాప్రాంతపు సంఘం అధ్యక్షులైన బోనూరి కన్నయ్యగారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు.

'ఆదర్శ ప్రవర్తనమే వాస్తవికమైన సంస్కృతి'

సాంస్కృతిక స్వేచ్ఛాసభలో రాజాజీ ఉద్బోధ

మదరాసు, సెప్టెంబరు 13. "సంస్కృతి అంటే కళలు, వాఙ్మయము, విజ్ఞానము మాత్రమేకాదు ఆదర్శమైన ప్రవర్తనమే నిజమైన సంస్కృతి సాంస్కృతిక స్వేచ్ఛ హద్దుపద్దూ లేని స్వేచ్ఛకాజాలదు. ఆత్మశిక్షణము స్వయం నిగ్రహమువల్ల కలుగగల ఆదర్శప్రవర్తనము మూలముగ సంఘ శ్రేయోభివృద్ధి సౌభాగ్యమును సాధించుటకు ప్రయత్నించుట మంచిది నియంతృత్వాధికారం ద్వారాగాని ప్రభుత్వ నియమాలవల్లగాని ఆ స్థితిని యేమాత్రం సాధించలేము", అని మదరాసుప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు నేటి ఉదయం భారతీయ సంస్కృతిక స్వేచ్ఛ వార్షికమహాసభను ప్రారంభిస్తూ ఉద్బోధించారు

ఈ సభకు ఉత్తరప్రదేశ్ హోం మంత్రి శ్రీ సంపూర్ణానందగారు అధ్యక్షత వహించారు. అన్ని పార్టీలకు చెందిన ప్రముఖులు, న్యాయమూర్తులు, పుర పెద్దలు సభకు విచ్చేశారు.

శ్రీయుం ధిక్షవర్తలంగారు అభ్యాసంపంథాధ్యక్షులు ప్రతినిధులకు స్వాగతం తెలుపుతూ మానవుడు తన సంపూర్ణజీవితమును బాధించుకోవాలికి ఆహారం ధర్మయుండరాదని అపుడే వ్యక్తులు వికాసము పొందటానికి అవ్వదు కళలుగగలదని అన్నారు భావ స్వేచ్ఛ క్రియలకు స్వేచ్ఛ నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వములలో నే వుండగలదు. నియంతృత్వం పరిపాలనయందు వ్యక్తిస్వాతంత్ర్యం లేదు ప్రపంచంలో శాంతి సుస్థిరంగా ఉండాలంటే గాంధీజీ అహింస, ప్రేమ సిద్ధాంతాలపై ఆధారపడే సంస్కృతి విరాజిల్లవలసినవి శ్రీ భిక్షవర్తలంగారు చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు మహాసభ ప్రారంభోత్సవమును జరుపుతూ ఇల్లా చెప్పారు సంస్కృతికి స్వేచ్ఛనుంచేటి హద్దు మీరిన స్వేచ్ఛ కలిగియుండడం కాదు సంస్కృతి అనగా ఆదర్శమైన పద్ధతిలో ప్రజలు ఆత్మశిక్షణము నిగ్రహము కలిగి ప్రవర్తించుకోడమే అని బలపరియున్నది. పరుల యోగక్షేమాలకు ప్రతిబంధకముగానుండక సంఘ శ్రేయాన్ని మనస్సునందుంచుకొని నడుచుకోడం జరగాలి ఈ ప్రవర్తనమును ప్రభుత్వ నియమాలు భిక్షులవల్లనాధింపలేము ఆత్మనిగ్రహమువల్ల కలుగగల ప్రవర్తనము ఆదర్శప్రాయముగా నుండగలదు భారతీయ సంస్కృతిలో ఇదియే ప్రధానాంశము మనక్రియలన్నీ పరులకు ప్రతిబంధకముగానుండని విధమున సన్మార్గము లో జరుపుకొంటే ఆదర్శమైనజీవితమును పాటింపవచ్చును కమ్యూనిస్టు పరిపాలనలోనైనా మనుష్యులను యేవో కొన్ని వస్తువులుగామార్చి వ్యక్తిగత స్వేచ్ఛలేకుండా చేయబడుతున్నది. వారు సత్యమును ఆత్మబలమును పరిపంపజేస్తున్నారు. అట్టి స్థితిలో సత్యమైనమార్గంలో జీవితమును ఎవరూ సాధించుకోలేరు నీతి నియమాలు విస్మరింపబడుతున్నవి నీతి ధర్మము పాటించనివ్యవస్థ వృద్ధిపొందాలనుకు ఇటు నితినియమాలను తిరస్కరించకుండా అటు ప్రభుత్వ నిర్బంధ నియమాలకు ఒగ్గకుండా ఆత్మశిక్షణము, నిగ్రహమువల్ల ఏర్పడే జీవితము, సంస్కృతియే ఆదర్శమైనది అట్టి సంస్కృతివల్ల దేశాభ్యుదయమును సాధించుకోడంఅవసరమని శ్రీ రాజాజీ గారు చెప్పారు

అధ్యక్షుడు శ్రీ సంపూర్ణానందగారు అధ్యక్షోపన్యాసములో భారతీయ సంస్కృతికి వివిధదేశాల సంస్కృతికల తారతమ్యాలు వివరించి సంస్కృతిక స్వేచ్ఛను రక్షించుటకు వైజ్ఞానికులు ముఖ్యంగా తలపెట్టవలెనని విజ్ఞాపన చేశారు

ఆంధ్రరాష్ట్రంలో ప్రకాశంగారి నాయకత్వాన సుస్థిర ప్రభుత్వం

అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 12: ప్రకాశంపంతులుగారు ప్రజా సోషలిస్టుపార్టి లో తమ సంబంధాలను తీసివేసినట్లయితే ఆయన కాంగ్రెసు పాలిటికి పెట్టనికోటయై పోషణకుండా ఉండగలరని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇవాళ ఇక్కడ ఒక పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో వెల్లడించారు.

"నూతన ఆంధ్రరాష్ట్రం అధ్యక్షుని పరిపాలనలో ఆరంభ కాలంలో దుర్గవర్గరుమెజారిటీ పార్టీలాయకులు పిలిచి, మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయమని కోరడం న్యాయం. కాని, ఆ మంత్రివర్గం అట్టే సమర్థంగా పనిచేయలేదనీ, వివిధ ప్రజాస్వామ్యపక్షాల అగ్రనాయకుల మధ్యగల విభేదాలు మూలంగా కొద్దిమాసాలలోనే అది బహుశా పతనం కావచ్చునని అనుమానంగా నే ఉంది. కాబట్టి, ఇటువంటిస్థితిలో అఖండమైన త్యాగమూ పండితారిక అనుభవజ్ఞుడూగల ప్రకాశంగారివంటి మహోన్నతవ్యక్తి సహా పక్షుడుగానైనా పరి తిరిగి కాంగ్రెసులో ప్రవేశించి, కాసేపు చర్యలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సూచిత అంశాలన్నిన్ని నడిపించడానికి వీలు కలదా? అయితే ఆ పని చెప్పి ఎన్నికలదాకా కొట్టుకొని నిలబడగల సుస్థిరప్రభుత్వం ఏర్పడగలుగుతుంది కాబట్టి ప్రకాశంగారు తిరిగి కాంగ్రెసులో చేరడానికి నేను చాలా హర్షిస్తున్నాను" అని కూడా కాళేశ్వరరావుగారు చెప్పారు. (స్వ వి)

అక్టోబరు 1 ఆంధ్రలో సెలవు దినం

[1 వ పేజీ తరువాయి]

టాడు పీనియర్ సూపరింటెండెంటు పోస్టు ప్రస్తుతానికి ఖాళీగ వుంటుంది

ఆంధ్ర ప్రభుత్వమునకు శిల్ప సలహాదారుడు వాని కొక అపిస్టెంటువుండాలని నిశ్చయించబడింది కాని ఈ ఉద్యోగాలను నూతన ఆంధ్రరాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది

ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు కార్యాలయంలో ఇద్దరు సూపరింటెండెంట్లు రి అప్పర్ డివిజన్ సూపరింటెండెంట్లు 4 లోయర్ డివిజన్ సూపరింటెండెంట్లు 4 స్టెనోటైపిస్టులు వుంటారు. ఇద్దరు సూపరింటెండెంట్లు తప్ప మిగిలినవారు ఆంధ్రులే వుంటారు

శానిటరీ, ప్రజారోగ్య శాఖలో 24 సర్కిల్ సానియర్ ఇంజనీర్లు ఓవర్ సీర్లు వుంటారు వీరంతా ఆంధ్రులే

బాయిలర్ ఇన్‌స్పెక్టర్లు 8 మందిలో ఇద్దరు ఆంధ్రదేశీయులు ఒకరు ఆంధ్రుడుగ వుంటారు

శ్రీ త్రివేదీ కమిటీవారు ఇవ్వాళ బ్రాడ్ కాస్టింగ్, రిజిస్ట్రేషన్, మత్స్య శాఖలకు సిబ్బంది కేటాయింపు గురించి పరిశీలించారు

ప్రభుత్వ వ్యాపారసంస్థలకు సంబంధించిన లెక్కలు గురించి కూడ ప్రత్యేకమైన పుస్తకాలు, ఆంధ్ర ప్రభుత్వం తెలియజేసినట్లు తెలుస్తోంది

ప్రారంభోత్సవ కార్యక్రమం

ప్రధాన మంత్రి నెహ్రూ కార్యక్రమము, కర్నూలులో సెప్టెంబరు 30 అక్టోబరు 1 లలో జరగవలసిన వివిధ ఉత్సవాల కార్యక్రమమును పరిశీలించి నిర్ణయం చేశారు

'భాషారాష్ట్రోద్యమం వెనుకబడిన జాతులు సాగించే ఉద్యమంకాదు'

మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభిగారి వివరణ

నాగపూరు, సెప్టెంబరు 11 'భాషారాష్ట్రోద్యమం వెనుకబడివున్న సంఘాల ఉద్యమంకాదు వివిధసంస్కృతుల పరిరక్షణయే జాతీయతగా పరిగణింపబడదగిన దేశంలో భాషారాష్ట్రోద్యమం సక్రమమైన ఉప-జాతీయోద్యమము' అని మధ్యప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభిసీతారామయ్యగారు యిక్కడ ప్రకటించారు

పత్రికారచన శాఖ విద్యార్థుల ప్రెస్ క్లబ్బును ప్రారంభిస్తూ గవర్నరు ఇంకా ఇలాఅన్నారు "ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని కేవలమూ వెనుకబడిన సంఘంవారి ఉద్యమంగా చెప్పకూడదనీ, ఆదర్శప్రాయమైనదిగా చేయాలని మొదటినుంచీ నేను వాంఛిస్తూవున్నాను ఆంధ్రరాష్ట్ర స్థాపనను అంగీకరించినవారుకూడా ఈ ఉద్యమం వెనుకబడివున్నవారు పాల్గొన్న ఉద్యమమని తలుస్తున్నారు

ఆంధ్రరాష్ట్రానికి గవర్నరుతో నేను ఇలా అన్నాను ఆయనపేరు యింకా ప్రకటితం కాకపోయినా అయన యెవ్వరో అందరికీ తెలిసివున్నది ఆయనతో మాట్లాడుతూ 'ప్రధాని మీపై పెట్టిన బాధ్యతను నిర్వర్తించడం మాత్రమే గాక ఉద్యమం మాత్రాలు మాకుబాగా అర్థమైనంగుణం మీరు ఆ స్థానాన్ని చక్కగా పూరించగలరు అని అన్నాను,"

ఆంధ్ర ప్రభుత్వంతో ప్రకాశంగారి సహకారం

కళావెంకట్రావుగారి హర్షం

రాజమండ్రి, సెప్టెంబరు 11: ఆంధ్రరాష్ట్రపరిధిలోనుండే తమిళ బాధలను ప్రకాశంగారు గుర్తించి సహకరించడం చాలా ముదావహమని కళావెంకట్రావుగారు పేర్కొన్నారు.

కళావెంకట్రావుగారు నేడు మదరాసునుంచి ఇక్కడికి వచ్చారు శ్రీయుతులు కాశీభట్ల లక్ష్మీనరసింహారావు, పిలుమూరి పాతిరాజుగారలు ఆయనకు గోదావరి సేవన్లో జ్యాగతమిచ్చి రహదారి బంగాళాలో విందుజేశారు

ఆంధ్ర శాసనసభ్యులతో ఆంధ్ర ప్రభుత్వ యేర్పాటును గురించి "ఆంధ్ర పత్రిక" నేడు ప్రచురించిన వార్తలు చాలామందికు యదార్థాలనీ, అంతకంటె ఈ విషయంగురించి తాము చెప్పవలిసినదేమీ లేదనీ వెంకట్రావుగారు మా విలేఖరితో అన్నారు ఆంధ్రరాష్ట్రంలో ఏ కారణంవలనూ కూడా గవర్నరు పరిపాలన ఏర్పడకుండా ప్రజాస్వామిక పక్షాలు ప్రభుత్వ మేర్పాటు చెయ్యడం ఈ పరిస్థితులలో చాలా అవసరమని కూడా వెంకట్రావుగారన్నారు. (స్వ వి)

దక్షిణాఫ్రికా గ్రామాలలో భారతీయులమీద మలాన దాడి

వర్తకం, అమ్మి చేసుకునేందుకు వీరికి వీలు లేకుండా చేయాలని నేషనలిస్టుపక్షం ఆలోచన

కేప్‌టౌన్, సెప్టెంబరు 11: దక్షిణ ఆఫ్రికాలో పల్లెటట్టుల్లో గూడా అరుటి భారతీయుల వర్తకం మొదలైన వృత్తులను అవలంబించి బ్రతికేందుకు వీలులేకుండా చెయ్యాలని మలాన్ నేషనలిస్టుపక్షం ఆలోచనలు చేస్తున్నది

ఈ పక్షం ఈసారి టౌన్స్‌వారూ పోలైనప్పుడు ఇటువంటి ఒక్కదాన్ని చేస్తుంది

తమ్ము సాంకేతిక కళాశాలకు అనుబంధంగా ఈ కళాశాలను కట్టనున్నది అంగుకుతూ మిటీవారు అంగీకరించలేకపోతే ఇప్పుడు లిటిల్‌టన్, ఫెన్నర్ బ్రాన్స్ ఈ విషయాన్ని గూర్చి ప్రాంతీయ ఒక ఉత్తరానికి జవాబుప్రాయాలి కమిటీవారు తమ ప్రభుత్వం ఈ సూచనకు అంగీకరించడానికి పోవడం, ఆ శాలలను ప్రత్యేకం భారతీయుల సంకట్టాలని వారు ప్రయత్నిస్తు ఒక ఆరోపణ చేసారు ఈ ణను బ్రాన్స్ నేను ఒక ప్రకటనూ, లిటిల్‌టన్ తిరస్కరణ బుమ బహిరంగం

ఆంధ్ర బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

[1 వ పేజీ తరువాయి]

సూచనలను అంగీకరించి తీరతామని మంత్రి శ్రీ పంతులు ఇవ్వడం పొడిగారు ఆ సూచనలకు ఎంతో గౌరవమిచ్చినప్పటికీ, ఆత్మనిర్ణయం చేయవలసింది ప్రభుత్వమా, పార్లమెంటే, అని తమ అధికారాన్ని మరొకరికి అప్పగించజాలవు ఈ విషయమై చర్చను మనం కృతజ్ఞతగావాసుని జన్మదినం నాడు అరంభంచాము ఇవ్వాళ మరో పుణ్యదినమైన విజయకరమైనదినాడు బిలును ఆమోదిస్తున్నాము బాలగంగాధర తిలక్ ఈ రోజు జన్మదినం భారతీయ పునరుత్థానానికి ఉద్యమం ప్రారంభించారు ఆంధ్ర పునరుత్థానానికి, అరిత్యా యూనిట్టికి పునరుద్ధానానికి భారతీయ ఈ బిల్లును అటువంటి ఈ రోజున మనం ఆమోదింపడం శుభసూచకం ఆంధ్రదేశానికి సర్వశుభాలూ, సకల విశ్వైశ్వర్యాలూ చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని కట్టుగా అన్నారు అచిరిమాటలంటూ ఆయన చేతులుజోడించి, తిలకుని, 'జైహింద్' అన్నారు

"రిస్టు రేడియో"

వాషింగ్టన్, సెప్టెంబరు 13: అమెరికా సైనిక ఇంజనీర్లు 'రిస్టు వాచ్' మాదిరి 'రిస్టురేడియో' ను తయారుచేసినట్లు నిన్న ప్రకటించబడింది 36 మైళ్ళ దూరంలోగల శబ్దాన్ని దీనిద్వారా మానిటర్ చేయవచ్చు దీనిబరువు 25/8 పౌన్సులు పొడవు 2 అం వెడల్పు 11/8 అం మందం 2¾ అం పెన్సిల్‌మొన అంతవుండే మెర్క్యురీ బ్యాటరీతో పనిచేస్తుంది మణికట్టునుంచి చొక్కా చేతిలోగా చెవివద్దకు తీగ వుంది, దానిచివర శ్రవణయంత్రం వుంటుంది

దక్షిణ కొరియాకు కొత్త అమెరికన్ సర్వసేనాని

కొరియా, దూరప్రాచ్యాలలో అమెరికన్, మిత్రసేనల సర్వసేనానిగా జనరల్ కార్ల్‌స్టాడ్ జనరల్ జాన్‌మాలీను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు నియమించారు

చైనాసేనాని నిబ్బరం

కొరియాలోని చైనా వలంటీర్ సేనాని జనరల్ పెంగ్ టెహ్‌హ్యాయ్ ఇటవల చైనాప్రభుత్వ కేంద్రసంఘం యా, అమెరికన్ సేనలు కొరియాను భగ్నపరిస్తే, ఉపరాజ్యానికి కూడని హామీఇచ్చి ప్రకటించింది శానికి చైనా ఉండాలనీ ప్రభుత్వానికి

ఖైదీల ఏర్పాటు

ఈ భయిదీలను చుటూ రెండు వరుసల ముళ్లతీగెట్టిన ఆవరణలో ఉంచుతారు. ఈ రెండు కంచెలకూ మధ్య ఒకకంచెకంటే ఉంటుంది.

స్వదేశానికి వెళ్లాలని మనసుమార్చుకున్న భయిదీలను విడిగా ఉంచటం జరుగుతున్నది ఒకఖైదీ ఇట్లా మనసు మార్చుకున్నందుకుమిగిలినవాళ్ళుఅతిడిని తిన్ని చంపి చూస్తుంటే భారతీయ సిబ్బంది అతణ్ణి రక్షించారు

స్వదేశానికి పోగోరిన ఖైదీలు తటస్థ ప్రతినిధుల సమక్షంలో రహస్యంగా తమ చేతుల ప్రతినిధులనుపంచి చెప్పేమాటలనువినాలి అతిరహస్యంగా తమలో తాము మాటాడుకోవచ్చు చివరకు చిన్నచిన్న గుంపులుగా ఒక బాడుగగదిలోనికి పంపబడతారు దానిచివర రెండు తలుపులు ఉంటవి. స్వదేశాలకు వెళగోరేవారు ఒక తలుపు నుంచీ, ఇతరులు రెండవదాంట్లోనుంచీ వెడతారు. అతిదవాతి వారిని వాటుకోరిన పక్షప్రాంతాలకు పంపటం / ఉరుసుతది.

మనకు మార్చుకున్న వారు చిలయంతి త్వరలో స్వదేశానికి పంపబడతారని తటస్థపక్షాల సంఘం నేడు ప్రకటనచేసింది.

కొరియాలో తీవ్రమైన పరిస్థితి

జలప్రదర్శనకడం, పోలీసు మొదలైనచి ఎక్కడ అధీ ప్రదేశాలు

అఖిలాంధ్ర గ్రంథాలయ మహాసభ

ప్రతినిధులు విరివిగారావాలని విజ్ఞప్తి

మీనవిలూరు, సెప్టెంబరు 7 పగోదావరిమండల గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు బాపిరాజుగారిలా ప్రస్తుతాన్నారు సెప్టెంబరు 18 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అఖిలాంధ్ర గ్రంథాలయ మహాసభకు హైదరాబాదు సంస్థానంలోని పల్లాంగుడా, జనగామపట్టణమున జరుగనున్నది. మహాసభకు అనుబంధంగా గ్రంథాలయప్రదర్శనం కూడా యేర్పాటైంది ఉద్యమాభివృద్ధికి సంబంధించిన వంతవరకు ప్రచారశాఖ, పరిశోధన శాఖ, నిర్వహణశాఖల ప్రత్యేక సమావేశాలుకూడ యేర్పాటు చేయబడ్డాయి

కనుక యీ సమావేశాల్లోనూ, మహాసభలోనూ ఆంధ్రదేశంలోగల అనుభవజ్ఞులు - సేవాతత్పరులైన గ్రంథాలయ కార్యకర్తలు పాల్గొని ఉద్యమాభివృద్ధికి అవసరమైన అమూల్య అభిప్రాయాలను తెలియచేయవలసిందిగా కోరుతున్నాను

స్థానిక సంస్థలు, సహకారసంఘాలు గ్రంథాలయాలు నిర్వహించే విషయంలో తమకిగల అనుభవాలు తెలియజెప్పుటానికిమరియు సుప్రభుత్వంవారు పాటి ప్రయోజనాభివృద్ధులను, దివ్యతేజములను మంజూరుచేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి, ఉద్యమానికి అమూల్య సహకారం చేసియున్నారు ఈ సదవకాశాన్ని యెంతమంది వినియోగించుకొంటారో చూడవలసివుంది

ముఖ్యంగా పశ్చిమగోదావరిజిల్లాకు సంబంధించిన గ్రామపంచాయతీలు, సహకారసంఘములు యీ సదవకాశాన్ని వినియోగించుకుని మహాసభకు ప్రతినిధులనుపంపి సభ జయప్రదముయ్యేటట్లు చేయగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ ప్రతినిధులకుసూచనలు

విజయవాడ, సెప్టెంబరు 9: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘకార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారిలా వ్రాసున్నారు,

"ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సభ్యులు (అన్నితరగతులవారు) ఆంధ్రదేశంలోని (గ్రంథాలయములు, పఠనాలయములు, వయోజన విద్యాసంస్థలు, వయోజన విద్యాప్రచారకులు, గ్రంథ భాండాగారులు, గ్రంథాలయ శిక్షణను పొందినవారు-పల్లాండజిల్లా జనగామ పట్టణమున యీ నెల 18,19, 20 తేదీలలో జరుగనున్న 29 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభకు ప్రతినిధులుగ హాజరుకావచ్చును

జనగామ సెంట్రల్ రైల్వేలో విజయవాడ-హైదరాబాదు లైనులోని స్టేషను పట్టణము. మహాసభ ప్రతినిధులు తమరాక విషయం, ప్రతినిధి రుసుము తో సహా ముందుగానే "ఆహ్వానసంఘ కార్యదర్శి, 29 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ, జనగామ సెంట్రల్ రైల్వే" చిరునామాకు తెలుపవలసియుండును. ప్రతినిధి రుసుము వ్యక్తులకు రు 1 ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘసభ్యులుగానున్న సంస్థలకు రు 2 ఇతరసంస్థలకు రు 8.

మహాసభలో తీర్మానములను ప్రతిపాదింపదలచు ప్రతినిధులు తమ తమ తీర్మానాలకు యీ నెల 16 వ తేదీలోపల చిరునామాకు సంపవలెను

అయా సంస్థలు తమతమ ప్రతినిధుల పేరును, చిరునామాలను ముందుగా ఆహ్వానసంఘం కార్యదర్శిగారికి తెలుపవలెను.

గ్రంథాలయ వ్యవస్థనము పిల్లలపుస్తకాలబీరువాలతోనుచు

విజయవాడ, సెప్టెంబరు 8 ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యదర్శి, శ్రీ పాతూరి నాగభూషణంగారిలా వ్రాస్తున్నారు

"ఈ నెల 18,19,20 తేదీలలో పల్లాండజిల్లా జనగాం పట్టణంలో ఉన్నా నియా విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుడు డాక్టరు సూరి భగవతంగారి అధ్యక్షతన జరుగనున్న మహాసభ సందర్భమున యేర్పాటు కానున్న ప్రదర్శనలో బాలవాఙ్మయంలోని మేలు రకం పుస్తకాలను బహుమతులివ్వబడును, పిల్లల పుస్తకాలు, పత్రికలు వివరాలు సేకరించి ప్రకటించుటకుగూడా యేర్పాటు జరుగుతున్నది (ప్రకాశకులు తమతమ పుస్తకాలను పత్రికలు రెండేసి ప్రతుల చొప్పున మాకు పంపవలెను"

మధ్యడెల్టాలో రామకృష్ణమిషన్ కృషి

స్వామిసర్వంగతానంద వివరణ

అమలాపురం, సెప్టెంబరు 9: ఈ నెల 6, 7 తేదీలలో అల్లవరం, కొమరగిరి పట్నం, తూర్పుగండ, గన్నవరం మొదలైన పుట్టలు, బిలెండ్ పోలవరం గ్రామాలలో 21కి తొమ్మిదిరెలు దోపిడీలు ప్రజలకు పంచిపెట్టబడి పనిగోదావరి మధ్యడెల్టాలో వరదబాధితుల సహాయకార్యక్రమాన్ని రామకృష్ణమిషన్ తరఫున సహాయకార్యక్రమం జరిగించుచున్న స్వామి సర్వంగతానందగారు ప్రకటిస్తున్నారు వరదతాకిన 28 గ్రామాలలో 4,787 కుటుంబాలవారికి రామకృష్ణమిషన్ వారు వస్త్రాలు సహాయచేశారు మరికొన్ని కోతికేంద్రాలను రామకృష్ణమిషన్ వెలకొల్పనున్నది వస్త్రాలతోపాటు ఇండ్లుకట్టుకొనడానికి వారాలు ఇండిలో వారుకోరిన కిమ్మెలు విద్యార్థులకు పలకలు పుస్తకాలు మొదలైనవి సహాయచేస్తున్నారని కూడా అప్రకటనలో వున్నది. (స్వ వి)

కొత్తపేటకు గ్రామోద్ధరణమంత్రిరాక

అమలాపురం, సెప్టెంబరు 10 — రామచంద్రపురం తాలూకాలో వరదతాకిన ప్రాంతాలు చూచి మంత్రి పట్టాభిరామారావుగారు నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు కోటిపల్లి వద్ద రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు తిరువాత మంత్రి ఎన్ వి పి పట్టాభిరామారావుగారు అన్నంపల్లి పల్లి అక్కడి అన్నిపట్టపరిశీలించారు పసులపుల్లంక గండివిరుగూడా చూచి పందరులంక మీదుగా కొత్తపేట వెళ్ళారు. బందరులంక చేరిన పారిశ్రామికులకు వరదవల్ల కలిగిన నష్టం విచారించారు.

కొత్తపేట తాలూకాలోని అనాయంకాలం జరిగిన బహిరంగ సభలో వరదబాధితుల తరఫున అనేక విజ్ఞప్తులు మంత్రికి సమర్పించబడినవి కనీసం రాన్ను మూడు నెలల వరకైనా విద్యార్థులకు చుంచి విద్యాబోధన ఏర్పాటు చెయ్యాలనీ, రైతులు కౌలులన్నింటిని రద్దుచెయ్యాలనీ అనే విజ్ఞప్తులలో అభ్యర్థించబడింది

విజ్ఞప్తులకు సమాధానం చెపుతూ మంత్రి పట్టాభిరామారావుగారు వరదబాధితులకు ప్రభుత్వం అన్నివిధాల సహాయపడుతున్నారన్నారు ఇక ముందుకూడా తమశక్తిమేరకు ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. జీవకారుణ్యసంఘం ప్రేమసమాజం, రామకృష్ణ మిషన్ వంటి అవధికార సంస్థలు, అధికారులు వరదబాధితులకు చేస్తున్న సహాయాన్ని ఆయన ప్రశంసించారు కొత్తపేట పంచాయతీబోర్డు అధ్యక్షుడు చెందులూరి వీరభద్రరావుగారు కృతజ్ఞతాభివందనాలు సమర్పించారు తదనంతరం మంత్రి తమ బృందంతో ఏనుగు మహాలక్ష్మి వెళ్ళారు అక్కడ ఇసుకతిన్నెలు చేసిన పాలాలు మొదలైనవాటిని ఆయన పరిశీలించారు. (స్వ. వి.)

రోటరీ క్లబ్బుల్లో సభ్యత్వం

మధ్యతరగతివారికి గూడా యివ్వాలని గవర్నరు సూచన

విజయవాడ, సెప్టెంబరు 9 స్థానికకన్న సేవాధర్మమే గొప్పది అనే రోటరీ ఆశయాన్ని ఆదరించి పలువురు గా నిన్న సాయంత్రం విజయవాడ రోటరీక్లబ్బులో ప్రసంగిస్తూ మద్రాసు గవర్నరు పుట్టోధించారు కబ్బు అధ్యక్షుడు శ్రీ పి కె రాయ్‌గారు అధ్యక్షత వహించారు తొమ్మిదికాకి రోటరీక్లబ్బు సభ్యుడనని పరిచయం చేసుకుంటూ తను చేసేది రాజకీయమైన ప్రజాసేవఅని చెప్పుకున్నారు రోటరీక్లబ్బు సభ్యులుగా మధ్యతరగతివారిని స్త్రీలను గూడ చేర్చుకొనాలని గవర్నరుగారు కోరారు స్త్రీలను సభ్యులుగా చేర్చుకొనుటకు వారికి వృత్తులు, పేర్కొనాలి. గయ్యాళిభార్య, విశ్వాసంగల భార్య, వినయ విధేయతలుగల భార్య, యిటువంటివే వారిలో వృత్తులుగా వారే పేర్కొంటారు" అనివారు ఛలోక్తిగా చెప్పారు.

కార్యదర్శి శ్రీ జి కామరాజు గారు వందనములు సమర్పించారు (స్వ వి)

కనిగిరి తాలూకా శిస్తు వసూళ్లు

4 నెలలపాటు వాయిదా వేయాలని విజ్ఞప్తి

కనిగిరి, సెప్టెంబరు 9: కనిగిరి తాలూకాలో గత 8 పంటలాలుగా వరిదోసి పర్జాలు లేక కరువుపరిస్థితి లేర్పడినదనీ ప్రభుత్వం గంజి కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతులబద్దుండి శిస్తు వసూళ్లను 4 నెలలపాటు వాయిదా వేయాలని శ్రీ. ఎల్లమందా రెడ్డి ఎంఎల్ ఎ గారు విజ్ఞప్తిచేస్తున్నారు.

యీ విజ్ఞప్తిలో యింకా యిలా ఉన్నది: "ఈ తాలూకాలోని కరవు పరిస్థితులను మేము ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికీ ప్రభుత్వం గత 6, 7 మాసములనుంచి క్రమేపి కేంద్రములను ఎత్తివేసింది. దీనికితోడు కరవుపరిస్థితులను గూడాతిగ్గించి చేసింది. ఈలోపల ప్రజాసంఘాల ఆందోళన మూలంగా, ప్రభుత్వం, ధాన్యమును కొలతపరగూ ప్రజలకు పంపకం చేసింది కొన్ని గ్రామాలలో శిస్తులు కొంతి రెమిషన్ యివ్వడంకూడ జరిగింది కాని 1361-62 ఫసలీ శిస్తులను యిప్పుడు యివ్వమని రైతులగాన్ని ప్రభుత్వాధికారులు పట్టి చేస్తున్నారు కనీసం సజ్జపైరు చేతికి అందేవరకైనా, అనగా 4 నెలలవాకా శిస్తు వసూళ్ళను వాయిదా వేయాలి"

పరిస్థితులు దారుణంగా ఉన్నవి రైతులకు ఎమ్మెల్యే అప్పు పుట్టడంలేదు ఇటీవల కొద్ది వర్షం పడినా పరిస్థితులు యింతలో చక్కబడే అవకాశంలేదు కాన ప్రభుత్వం కరవుపనులు, చెరువుల మరమ్మతులూ వగైరా పనులు ప్రారంభించాలి. జ్ఞప్తంట చేతికి అప్పజెప్పకా గంజికేంద్రాలు నడపాలి అని కోరుతున్నాను"

గుడివాడ తాలూకా కాంగ్రెసు

గుడివాడ, సెప్టెంబరు 8 ఈ నెల 5 వ తేదీన కోగంటి రాజబాపయ్యగారి అధ్యక్షతన గుడివాడతాలూకా కాంగ్రెసుసభ్యుల సమావేశము ఎలమంచిలి రామకోటయ్యగారిని అధ్యక్షుడుగా యేకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సమితుల కార్యవర్గసభ్యులను నియమించి అధికారం అధ్యక్షునికిస్తూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా చేశారు

గోదావరి వరదబాధితులపట్ల జాలి ఘూతి ప్రకటిస్తూ, వరదబాధితులకు సహాయం చేయమని ప్రజలకు విజ్ఞప్తి చెస్తూ, గుడివాడతాలూకాలో పేదవారికి బియ్యం చౌకగా దొరకడానికి వీలుగా చౌకదుకాణాలు నెలకొల్పమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

విజయనగర పట్టణ కాంగ్రెసు

విజయనగరం, సెప్టెంబరు 10 ఈ మధ్య జరిగిన విజయనగరం పట్టణ కాంగ్రెసు సంఘ ఎన్నికలలో ఈ క్రింది సభ్యులు పోటీలేకుండా ఎన్నికైనారు. క్రియాశీలులు: జాతాయణం రావూరావు, జాతాయణం విశ్వేశ్వరం పంటపాటి చిన వెంకన్న, మోట మంత్రి పాపారావు, ఎస్ గోపాలకృష్ణమూర్తి, సూరంపల్లి వీరభద్రస్వామి, ఎం బి ఎస్ ఆచారి తాడి సురమూర్తి, ఐ. రామసింగ్, డాక్టర్ యామండ్ర రమణమూర్తి, సూరంపల్లి విజయరామయ్య, జాతాయణం సీతారామయ్య కడిమిశెట్టి వెంకటసుబ్బారావు కె ఎస్ ఎస్ పట్నాయక్కు, లక్కరాజు వెంకటరావు, గోళ్ళ తిమ్మయ్య, నూకా రమణమ్మ, మొయిద అప్పలస్వామిఎం బంగారరాజు, సి హెచ్ విశ్వనారాయణరాజు గార్లు, పైసభ్యులు లోగడ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తేదు తిరిగి కాంగ్రెసు సభ్యత్వాన్ని స్వీకరించిన వారు కూడా వున్నారు పట్టణ కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులూ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనుటకు సెప్టెంబరు 15 వ ఈ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడింది (స్వ వి)

బందరుతాలూకా కాంగ్రెసు

బందరు, సెప్టెంబరు 8: యీ నెల 5 వ తేదీన జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో జరిగిన బందరు తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడుగా రెడ్డాకు వరిసింహారావుగారిని ఏకగ్రీవంగా యెన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పూట్ల సుబ్రహ్మణ్యం గారిని, ప్రధాన కార్యదర్శిగా ఎర్రి వెంకటేశ్వరరెడ్డిగారిని, సహాయ కార్యదర్శిగా సూనిపరెడ్డి పీతారామయ్యగారిని అధ్యక్షుడు నియమించారా క్రియాశీలులు వల్లమారు వీర్రాజు, త్రిపురనేని మల్లిఖార్జునరావు, గాజుల వెంకటేశ్వరరావు, ముత్యాల చినవీరరాఘవయ్య, ముంగర సుబ్బారావు, సమ్మెట వీరభద్రయ్య, కొటే వెంకట కృష్ణారావు గారలు కార్యవర్గ సభ్యులుగా నియమితులైనారు

రేపల్లె తాలూకా కాంగ్రెసు

రేపల్లె, సెప్టెంబరు 7 తాలూకాలో కాంగ్రెసువాగులమ్మ ఐక్యమత్యం పెంపొందించి, ప్రచారం ద్వారా కాంగ్రెసుకు బలం చేకూర్చడానికి 28 మంది సభ్యులతో ఈ నెల 6 వ తేదీన ఐక్య కాంగ్రెసుగారి అధ్యక్షతన జరిగిన రేపల్లె తాలూకా కాంగ్రెసు సమావేశంలో ఒక సంఘాన్ని నియమించారు. గోదావరి వరద బాధితుల సహాయార్థం ధాన్యం, డబ్బు మొదలైనవి ఈ తాలూకాలో వసూలు చెయ్యడానికి శ్రీయుతులు కొర్రపాటి వెంకటదేవప్పరావు, డాక్టరు చల్లపల్లి మురహరిరావు, దేవి వేణి చెంచయ్య, కొలూరి పాండయ్యగారి, అతిలూరి రంగారావు, చిట్టిమాతు లాఘవయ్యగారలతో ఒకవుప సంఘం నియమించారు. రాజకీయబాధితులకు లోగడ మంజూరు చేయబడిన భూములవిషయంలో వున్న తగాదాలనుగురించి పక్షపాతమైన విచారణచేసి, అవసరమైన చర్యలు తీసుకొనడానికి శ్రీయుతులు కుడితి పూడి పుండరీకాక్షయ్య, బడలూడి కాశేశ్వరయ్య, తింగిరాల పిచ్చయ్యశాస్త్రిగారలతో ఒక ఉపసంఘం నియమించారు తాలూకాలోని చేనేత పారిశ్రామికులకు సహకారసంఘాలద్వారా రుణాలిచ్చి వారిని ప్రోత్సహించమని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు

రేపల్లెతాలూకా ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం

రేపల్లెతాలూకా ప్రాథమికోపాధ్యాయసంఘం సమావేశం రేపల్లెలోగల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలూరి రామకృష్ణారావుగారి అధ్యక్షతన ఈ నెల 6 వ తేదీన జరిగింది గుంటూరు (దక్షిణ)జిల్లా విద్యాశాఖాధికారి డి రాజగోపాలాచారిగారు సూతన విద్యావిధానంవల్ల కలిగే ప్రయోజనాలను గురించి ఉపన్యసించారు. ఉపాధ్యాయులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు సుమారు 300 మంది ఉపాధ్యాయులు సమావేశానికి వచ్చారు (స్వ వి)

విజయవాడ నూనె మిల్లులోఅగ్నిప్రమాదం

దాదాపు లక్షరూపాయల నష్టం

విజయవాడ, సెప్టెంబరు 12: ఈ పట్టణంలోని గాంధీనగరంలోవున్న దుర్గా నూనెమిలులలో నిన్న రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు లక్షరూపాయల నష్టం సంభవించింది మిల్లులోని యంత్రాలు చాలా దెబ్బతిన్నవనుకొంటున్నారు మిల్లులో నిలువచేయబడిన పొగాకుని త్తెలాలు వేరుశెనగపిండి, మూడువూరిండ్లు పనకు రామప్రతి అయినవి

ఈ అగ్నిప్రమాదం కారణంగా సుమారు 12 గంటలపేపు గాంధీనగరం ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరయినే అవాంతర మేర్పడింది ఈ ప్రమాదకారణాలు తెలియవు పోలీసువారు ఈ విషయంగురించి దర్యాప్తుసాగిస్తున్నారు పి టి ఐ

కళాప్రపూర్ణ వేదము వెంకటరాయశాస్త్రిగారి శతవార్షికోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 10: ఈ పవిత్రత్సవం డిసెంబరు 21 వ తేదీన శ్రీకళాప్రపూర్ణ వేదం వెంకటరాయశాస్త్రిగారి శతవార్షికోత్సవం నెల్లూరు పెమూరు సమాజంవారి ఆధ్వర్యాన జరుగుతుందని ఆ సమాజంవారు ప్రకటిస్తున్నారు పారస్వతగోష్ఠి, శతావధాన మహాసభ, మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడనున్నవని తెలుస్తోంది, ఈ వుత్సవాలకు విశాఖ విద్వచ్చిరోమణి వారు పారస్వతాభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు

"కన్యాదానం"

బళ్లారి, సెప్టెంబరు 12: బళ్లారిజిల్లాలో కొంతిభాగాన్ని ఆంధ్రోదయ కనీసం మైసూరు సంస్థానానికి సంక్రమింపచేయడాన్ని మద్రాసు రాష్ట్రప్రభుత్వం కర్ణాటకానికి ఇచ్చివేయడాన్ని బళ్లారిజిల్లా ప్రజల సుఖపడగలరని తెలుపుతూ మిల్లులో నిలువచేయబడిన పొగాకుని త్తెలాలు వేరుశెనగపిండి, మూడువూరిండ్లు పనకు రామప్రతి అయినవి

ఈ అగ్నిప్రమాదం కారణంగా సుమారు 12 గంటలపేపు గాంధీనగరం ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరయినే అవాంతర మేర్పడింది ఈ ప్రమాదకారణాలు తెలియవు పోలీసువారు ఈ విషయంగురించి దర్యాప్తుసాగిస్తున్నారు పి టి ఐ

కళాప్రపూర్ణ వేదము వెంకటరాయ శాస్త్రిగారి శతవార్షికోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 10: ఈ పవిత్రత్సవం డిసెంబరు 21 వ తేదీన శ్రీకళాప్రపూర్ణ వేదం వెంకటరాయశాస్త్రిగారి శతవార్షికోత్సవం నెల్లూరు పెమూరు సమాజంవారి ఆధ్వర్యాన జరుగుతుందని ఆ సమాజంవారు ప్రకటిస్తున్నారు పారస్వతగోష్ఠి, శతావధాన మహాసభ, మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడనున్నవని తెలుస్తోంది, ఈ వుత్సవాలకు విశాఖ విద్వచ్చిరోమణి వారు పారస్వతాభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు

అమృతలూరు మేజరు పంచాయితీ ఎన్నికలు

అధ్యక్షుడుగా మైనేని కృష్ణయ్యగారి ఎన్నిక

పెదుకూపలి, సెప్టెంబరు 7 అమృతలూరు మేజరు పంచాయితీకి ఈ నెల 3 వ ఎన్నికలు జరుపబడినవి అధ్యక్షులుగా మైనేని కృష్ణయ్యగారు ఎన్నికైనారు సభ్యులు మానుకొండ రోపెయ్య, చేకూరు ఉమామహేశ్వరరావు రాపర్ల ఆదెయ్య, బుప్పా సుబ్బయ్య పరుచూరు జాగేశ్వరరావు, కొత్తపల్లి వరహారి, కాపర పీర రాఘవయ్య, పోంపల్లి శివరామకృష్ణయ్య గార్లు తేళాలి పంచాయితీ అధికారిగారే ఎన్నికలు జరుపబడినవి.

బొబ్బిలితాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం

బొబ్బిలి, సెప్టెంబరు 8: బొబ్బిలి తాలూకా పంచాయితీఅధ్యక్షుల సమావేశము, బొబ్బిలి వైద్యాధికారులు బొబ్బిలి పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ ఆరి గంగయ్యగారి అధ్యక్షతను జరిగినది యీ సంఘమునకు బొబ్బిలి తాలూకా పంచాయితీఅధ్యక్షులసంఘమని పేరుపెట్టబడినది ఈ సంఘమునకు శ్రీ కొల్లి వెంకటకూర్మారాయుడుగారిని అధ్యక్షులుగాను, ఆరి గంగయ్యగారిని (ప్రధాన కార్యదర్శిగాను, ఆరోగ్యశాఖ అప్పలస్వామినాయుడుగారి ఉపాధ్యక్షులుగాను, కార్యవర్గ సభ్యులుగా బల్ల సూరిపుడాయుడు, అల్లాడి అప్పలస్వామినాయుడు, దత్తి వరసన్నాయుడు, కర్రి క్రిష్ణమూర్తినాయుడు, యిసుగంటిరంగనాయుడు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు యీ రోజు సభ్యులుగాక అవసరమైన సభ్యులను అవసరముగా సభ్యులను చేర్చుకొనుటకు యీ కమిటికి అధికారము ఇవ్వడమైనది వరదబాధితులపట్ల జాలి ఘూతి ప్రకటిస్తూ విరివిగా విరాళాలివ్వవలసినదిగా తీర్మానించారు.

దివితాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం

కోడూరు, సెప్టెంబరు 9. దివి తాలూకా గ్రామ పంచాయతీ అధ్యక్షులు చల్లపల్లి పంచాయితీ కార్యాలయంలో డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు అధ్యక్షతన ఈ నెల 6 వ తేదీ సమావేశమై తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం ఏర్పాటు చేశారు ఇరవై పంచాయతీలకుగాను పదముగురు పంచాయతీ అధ్యక్షులు సమావేశానికి హాజరైనారు

తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘానికి తర్వూరి పునూరు హేశ్వరరావుగారు, అధ్యక్షుడుగాను, చల్లపల్లి శివానందరావుగారు కార్యదర్శిగాను, శ్రీయుతులు చలపాని కుటుంబరావు భోగాది వెంకట సుబ్బారావు, కొల్లి శాగేశ్వరరావు, జనాబ్ మొహిద్దీన్ గారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు గోదావరి వరదబాధితులకు విరాళాలివ్వమని పంచాయతీలను కోరుతూ ఇదివరకే విరాళాలు పంపిన వారికి కృతజ్ఞతాభివందనాలు తెలియచేస్తూ ఒక తీర్మానం చేశారు

వినుకొండతాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం

వినుకొండ, సెప్టెంబరు 9: వరుసగా కాలాలోనిండుకుంటి కరువు వస్తున్న వినుకొండతాలూకాలో 1952-53 వ సంవత్సరానికి గ్రామ పంచాయతీలు వసూలు చేయవలసిన ఇండ్లపన్ను, బండ్లపన్ను మొదలైనవాటిని రద్దు చేయమని మదరాసురాష్ట్ర హానికరపరిపాలనాశాఖ మంత్రిని కోరుతూ ఈ నెల 6 వ తేదీన దివి శివి మూర్తయ్యగారి అధ్యక్షతన జరిగిన వినుకొండ తాలూకా గ్రామ పంచాయతీ అధ్యక్షుల సంఘం తాలూకా సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

పశువులకు సరిపడిన మేతలవల్ల రైతులకు అంత ప్రయోజనం లేదు కనుక వెంటనే కరువు నివారణపనులు ప్రారంభించమని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమైన ఈ తాలూకాను సమాజసేవకాన ప్రణాళికలు అమలుజరిగే ప్రాంతాలలో చేర్చమని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ ఒక తీర్మానం చేశారు గోదావరి వరదబాధితులకు విరివిగా సహాయపడమని పంచాయతీలను కోరుతూ ఒక తీర్మానం చేశారు

దువ్వ ఉపాధ్యక్షు ఎన్నిక

గువ్వ, సెప్టెంబరు 9 దువ్వ మజరు పంచాయితీ బోర్డుకు ఉపాధ్యక్షులుగా శ్రీ మునుకుట్ల విశ్వేశ్వరరావుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు

చినకాకానిపంచాయితీఎన్నికలు

మంగళగిరి, సెప్టెంబరు 6. చినకాకాని పంచాయతీ బోర్డు ఎన్నికలు జరుపబడినవి శ్రీ సుర్రం వెంకటేశ్వరావుగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఆస్పత్రిలో మంగళసూత్రం నాసుత్రాడు దొంగతనం

మద్రాసు, సెప్టెంబరు 11: జనరల్ ఆసుపత్రిలో ఈ నెల 2 వ తేదీన శస్త్రచికిత్సఅయిన తర్వాత వార్డుకు తీసుకెళ్ళే సమయంలో ఒక స్త్రీ కళ్ళలోని మంగళసూత్రాల నాసుత్రాడును దొంగిలించటం జరిగింది. వార్డుకు తీసుకుపోయే బండిలోనే మునిస్వామి రామచంద్రన్‌ను అరెస్టు చేశారు అతని బట్టకే ఆ నాసుత్రాడు దొరికినట్లు తెలుస్తున్నది

వైద్యులకు స్వల్ప కాలిక శిక్షణ

గుంటూరు వైద్యకళాశాలలో ప్రారంభం

గుంటూరు, సెప్టెంబరు 7 ఈ పట్టణంలోని వైద్యకళాశాలలో వైద్యులకు రిఫ్రెషర్ కోర్సులపుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డాక్టరు రమణమూర్తిగారు నిన్న ప్రారంభోత్సవం చేశారు ఆంధ్రలో మొత్తం మూడు కేంద్రాలలో ఈ శిక్షణా తరగతులు ప్రారంభింపబడుతున్నవని, వాటిలో గుంటూరులో ఇప్పుడొక కేంద్రం ప్రారంభించబడుతున్నదనీ విశాఖపట్టణంలో ఒకటి, కాకినాడలో మరొకటి ప్రారంభింపబడతవన్నారు ఆధునిక వైద్య విధానాలువివరించే ఈశిక్షణవల్ల డాక్టర్లు ప్రయోజనాలు పొందాలని వుద్బోధించారు. జిల్లా వైద్యకళాశాఖాధికారి డాక్టరు కేశవరాజ్ గారి కృతజ్ఞతాభివందనాలతో సభను గిసింది డాక్టరు రమణమూర్తిగారి గౌరవార్థం జిల్లావైద్యకళాశాఖాధికారి బిందుచేశారు పట్టణంలో వైద్యప్రముఖులు, వైద్యప్రముఖులు, వైద్యకళాశాఖాధ్యక్షులు తదితరులు విందుకు హాజరైనారు

తిరుపతిలో విచ్చగొండ్ల బెడద

తిరుపతి, సెప్టెంబరు 9: ఈ పుణ్యక్షేత్రంలో విచ్చగొండ్ల సంఖ్య యిదివరకెన్నడూ లేనంతగా విపరీతంగా ఉన్నది వీళ్లలో చాలామంది కుష్ఠు తదితర అంటువ్యాధులతో బాధపడుతున్నవల్ల గోవిందరాజస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డుకిరువైపుల బారులుతీరి కూర్చుని, తమ చేతులూ యాత్రికులను కీడించుకతింటున్నారు. వీళ్లగోల తగ్గించడానికి, అంటువ్యాధులు యాత్రికులకు సోకకుండా చేయడానికి ఆరోగ్యశాఖోద్యోగులు దేవస్థానంవారు యేదోమార్గం చూడాలని కోరుతున్నారు.

కర్నూలులో భూదానయజ్ఞ సమితి కార్యాలయం

కర్నూలు, సెప్టెంబరు 8: శ్రీ ఎన్నివి సుబ్రహ్మణ్యంగారిలా వ్రాస్తున్నారు "నూతన ఆంధ్రరాష్ట్ర రాజధానియగు కర్నూలు పట్టణమందు ఆంధ్ర భూదానయజ్ఞ సమితి కార్యాలయము యీ నెల 6 నుండి యేర్పాటు చేయడమైనది యీ క్రింది చిరునామాకు పుత్తరప్రత్యుత్తరములు, భూదానవిరాళములు యిచ్చేదాతలు, వివరములు తెలియ చేయవలెను చిరునామా; "ఎన్నివి సుబ్రహ్మణ్యం ఆంధ్రభూదాన యజ్ఞసమితి సంచారకులు, కేరాఫ్, ఎస్ ఎ గఫూర్ కార్యదర్శి భూదానయజ్ఞసమితి 1/155 కోట, కర్నూలు"

గుంటూరు వైద్యకళాశాల విద్యార్థిసంఘం

గుంటూరు, సెప్టెంబరు7 గుంటూరు వైద్యకళాశాల విద్యార్థిసంఘం నిన్న విశాఖపట్టణం ఆంధ్ర వైద్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టరు అనంతాచార్యులుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంలో జరిగిన సభకు మద్రాసురాష్ట్ర ప్రభుత్వ వైద్యకళాశాల డైరెక్టరు డాక్టరు రమణమూర్తిగారు అధ్యక్షత వహించారు. సభికులకు గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పూరాణశేషగారు స్వాగతం చెప్పారు.

తరువాత డాక్టరు రమణమూర్తిగారు ప్రసంగిస్తూ 1928 లో విశాఖపట్టణంలో వైద్యకళాశాల నెలకొల్పారన్నారు ఆ తరువాత ముప్పైసంవత్సరాలకు గుంటూరులో వైద్యకళాశాలభవనాలకు శంకుస్థాపన జరుగుతుందన్నారు ఇక ముందు విద్యార్థులు విశాఖపట్టణం వెళ్ళనవసరం లేకుండా గుంటూరులో వైద్యవిద్య నభ్యసించవచ్చునంటూ ఈ కళాశాల నెలకొల్పడానికి కారకులైన శ్రీమతి అనంటరుక్మిణీలక్ష్మీపతి గారినిసంస్మరించారు.

తరువాత అనంతాచారిగారు వైద్యవిద్యార్థిసంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ వైద్యవిద్య నభ్యసించేవారు శ్రద్ధాసక్తులతో విద్య నేర్చుకోవాలని అనంతాచారిగారన్నారు వైద్యులు ఎముకలు, శవాలను పరిశీలించడం కంటె సమాజంలో తోటిమానవులను సరిగ్గా అర్థం చేసుకొని సంఘసేవ చెయ్యాలన్నారు వైద్యవిద్యను పొంఘికవిద్యగా రూపొందించడానికివివిధ దేశాలలో కృషిజరుగుతున్నదన్నారు శ్రీమతి పూరాణశేషగారి కృతజ్ఞతాభివందనాలతో సభముగిసింది (స్వ వి.)

కీ॥ శే॥ దేశరాజు నారాయణరావుగారు

గుంటూరు, సెప్టెంబరు 9: సుప్రసిద్ధ ఆయుర్వేదవైద్యశాస్త్ర విద్వాంసులు, పలు గ్రంథ రచయితలులగు శ్రీ దేశరాజు నారాయణరావుగారు, యిప్పటి తమ స్వగృహంలో, హృద్రోగమువల్ల మరణించారు. వీరి వయస్సు 45 సంవత్సరాలు భార్య, యిద్దరు పి

హైరు కళాశాల యూనియన్

గారు, సెప్టెంబరు 9 ఈ పట్టణ హిందూకళాశాల విద్యార్థి నాయక్ ప్రారంభోత్సవం సాయంకాలం, ఆంధ్రప్రభుత్వ పాదకులు శ్రీ కార్ల శంకరశేష్వరరావుగారిచే జరుపబడినది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బలభద్రోస్యుల సుబ్బారావుగారు అధ్యక్షతన వహించారు. విద్యార్థి శ్రీనివాసన్ గారి ప్రార్థనగీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యక్షులు సుబ్బారావుగారు విద్యార్థుల పక్షాన 2800/- గోదావరి వరదబాధితుల సహాయార్థం 'ఆంధ్రప్రభ' నిధికి వెంకటేశ్వరరావుగారికి సమర్పించారు.

వెంకటేశ్వరరావుగారు విద్యార్థుల బాధ్యతలను గురించి చెబుతూ, "ఇప్పటి విద్యార్థులు రేపటినాయకులు కాబట్టి, ఆ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుటకు ఇప్పటినుండే తయారుకావాలని అన్నారు. ఆంధ్రరాష్ట్రం: స్వయం ప్రపత్తిమన్నదానిలో కొంత ఇబ్బందులు ఏర్పడినా, యీనాడు సంభవించిన ఘోర విపత్తులో ప్రతిచోటా విద్యార్థులు ముందుకువచ్చి అత్యుత్సాహముతో చిత్తశుద్ధి పనిగూడా చేయుటకు సిద్ధపడ్డారంటే యీ విద్యార్థుల నాయకత్వంక్రింద ఆంధ్రరాష్ట్రమునకు ఉజ్వలభవిష్యత్తు ఉంటుందనుటలో సందేహంలేదు అని వెంకటేశ్వరరావుగారన్నారు. ఇప్పటి ఆంధ్రనాయకత్వం నిమర్శిస్తూ, యీ నాయకత్వమునకు లక్ష్యశుద్ధి గాని, ప్రతిభగాని, ప్రజాసేవాసక్తిగాని శూన్యమని, ఆంధ్రలో కొత్తనాయకత్వం అవసరం, ఆ నాయకత్వం విద్యార్థులనుండే రాగలదని ఆశిస్తున్నాను అని అన్నారు.

తరువాత జి వి పున్నయ్యశాస్త్రిగారు ఉపన్యసిస్తూ, ఆంధ్రవిద్యార్థులు యీ రాష్ట్రపరిపాలన లో నే గాక, యావద్భారత పరిపాలనలోగూడా భాగస్వాములు కావలసిన ప్రబోధించారు. కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది. విద్యార్థులు 'ఆడిది' అను నాటకం ప్రదర్శించారు.

అమ్మకము

పొల్గా చిన్నకట్టడములనుండి పూడదీసిన జి పి ఐ షీట్లు 6'/8'/8'ల వి యున్నవి, వలు రకాల వుక్కు సామగ్రి యున్నవి. 2,700/- లకు లేక అంతకన్నా కొంచెము హెచ్చుతక్కువగా విక్రయింపబడును. ఈ సామగ్రిని అమ్మివేయుచేళలో అమ్మినవద్ద తనమీ చేసి కొనవచ్చును. ఐ యల్ టి డి. కంపెనీ లిమిటెడ్, అనవర్తి, తూ॥ గో॥ జిల్లా

అమ్మకము

గుంటూరుజిల్లాబోర్డు 1949 సమూహాయం డి. జి నెం 1888 రు సుడిజేరుకాలు ది 25-9 53 తేదీ పాయం త్రము 3 గంటలకు గుంటూరుజిల్లా బోర్డు ఆఫీసు భవనములో స్పెషల్ ఆఫీసరువారి పర్యవేక్షణలో ఆసిపెంటు గారిచే బహిరంగముగ వేలము వేయబడును

వారి స్వంత అడ్రసుగల కవరులు ఈ దినపత్రికారికి పంపినయెడల వేలము షరతులు తెలియపరచబడును

(సం) ఎ క్రిష్ణస్వామి,
స్పెషల్ ఆఫీసరు.

బరిష్ లేక మాల్టా

టిక్కెట్టు వెంటనే రు 14/- లేక 7/4 కు లీసికొని వరుసగా
రు 7,00,000/- గాని 3,00,000 గాని గలవండి ప్రాస్పెక్టస్‌కు వగైరాకు ఇంగ్లీషులో వ్రాస్తూ స్వంత అడ్రసు గల పోస్టు కవరుపంపండి

ఆక్ యస్ వాసన్,
72, లింగిచెట్టి వీధి, మద్రాసు-1

గోదావరి వరదభీభత్సం

సహాయానికై రాజాజీ పునర్విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 10. "ఇటీవల సంభవించిన వరదలవల్ల ఉభయ గోదావరులలో ప్రజలు విపరీతంగా నష్టపడినారనేది ప్రతివారికి తెలిసిందే. ఈ ప్రమాదానికి గురైన అభాగ్యులకు వెనువెంటనే సాయం చేయటానికి పనిచేస్తున్నాం" అని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు ఇవాళ ఒకప్రకటన ప్రకటనచేస్తూ ప్రబోధించారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వివరించారు:

"గతబుధవారం గవర్నరు అధ్యక్షతన కెరీఫ్ సమావేశపరచిన గోదావరి వరదబాధితుల నివారణ సంఘంవారు నిరాశ్రయులకై మరి కఠినమైన విజ్ఞప్తి చేయమని నన్ను కోరినారు

మనకున్నదానిలో కొంత ఇవ్వగల్గితే, వెనువెంటనే భీతితో లగిపోయి, మూసివేసిన పోవరబాంధవ్యం మరింత దృఢతరమవుతుంది జరూరుగా ముంగుకువచ్చి, ఉదారంగా నిరాశ్రయులు ఇమ్మని విజ్ఞప్తిచేస్తున్నాను నిరాశ్రయులను ఈక్రింది చిరునామాకు పంపండి.

గోదావరి వరదబాధితుల నివారణ సంఘంగౌరవ కార్యదర్శి కెర్ ఆఫ్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మద్రాసు 1

అలా కానపుడు పరాసరి వాకు పంపవచ్చును పోస్టుద్వారా పంపే వెళ్ళులను క్రాస్ చేసి మరీ పంపండి."

నూజివీడు రాష్ట్రీయ స్వయం సేవక సంఘ కృషి

నూజివీడు, సెప్టెంబరు 8 కష్టాలపాలయిన తోటి గోదావరి వరదబాధితుల సహాయార్థమై స్థానిక సంఘ సభ్యులు ఇంటింటికి తిరిగి 100 12-6 వసూలు చేసి రాజమండ్రిలోని సహాయ కార్యక్రమ నిర్వాహకులకు శ్రీ చిలుకూరి సుబ్రమణ్యశాస్త్రిగారికి పంపించారు.

వరద బాధితులకు సహాయపడమని విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 8 గోదావరి వరదబాధితుల సహాయానికి ప్రతి ఒక్కరు పూనుకోవాలని విజ్ఞప్తిచేస్తూ ఈ నెల 6 వ తేదీన జరిగిన సమావేశంలో విజయవాడ తాలూకా కృషికార్ పార్టీ సమావేశంలో తీర్మానించారు సభికు చినపుపాటి వెంకటేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు కృషికార్ పారీవాయకులు శ్రీయుతులు లచ్చన్న త్రిపుర్నేని రాఘవదాసుగారలుకూడా సమావేశానికి హాజరైనారు డాక్టరు శ్యామప్రసాద్ ముఖర్జీ, సురవరపు ప్రతాపరెడ్డి మూరాకు నరసింహారావుగారల మృతికి సంతాపం తెలుపుతూ ఒకతీర్మానంచేశారు.

బేతంచర్ల విద్యార్థుల సహాయం

బేతంచర్ల, సెప్టెంబరు 8: శ్రీ చిన వెంకటసుబ్బయ్యగారు కొందరువిద్యార్థులతో కలిసి యిరవై రూ॥ లు వ్రాసుచేశారు ఈ మొత్తాన్ని రామకృష్ణ మిషన్ (మద్రాసు)కు పంపారు

వరదప్రాంతాల్లో ఋణగ్రస్తుల రక్షణ ఆర్డినెన్సు

రాజమండ్రి, సెప్టెంబరు 9 తూర్పు గోదావరిజిల్లా కృషికార్లోక్ పార్టీ కన్వీనరు శ్రీ పెండ్యాల సత్యంగారు, ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పంపుతూ, గోదావరివరదల్లో, విశేష కష్టనష్టాలకు గురియైన రైతులను ఋణదాతలు ఎదడిపెట్టకుండా ఆర్డినెన్సు జారీచేయాలని కోరారు ఋణదాతలు యీ అదను చూచుకొని డిక్రీలు అమలుపరిస్తే యితర త్రాడబ్బు పరిస్థితిలోలేని రైతులు కొద్ది కిమ్మతులకే ఆస్తిపాస్తులను-ఋణదాతలకు కట్టిపెట్టు పరిస్థితి దాపురిస్తుందని డిక్రీలు అమలును తాత్కాలికము నిషేధిస్తూ మిగతా కోర్టు వ్యవహారాలకు యదారీతి జరుపుకొను అవకాశమిస్తు, ఆర్డినెన్సును జారీచేయాలని, విజ్ఞప్తిలో సూచించారు

గోదావరి వరదల మూలంగా లంకలు పూర్తిగా ఇసుకమేటి వేసినవి కొన్ని నదిలో కలిసిపోయినవి ప్రభుత్వం పాటిలంకలకు రైతులు చెలించిన ధరావరులు పాపసుయిస్తూ, మిగిలిన ప్రాంతాలలో పేద్యమునకు పనిచేయ ప్రదేశాలను పరిశీలించి, అందు పెద్ద తేలినభాగమును ఆ ప్రతిపాదిత మొత్తములో దామాపారేటు నిర్మాయించి బలవంతనిగూడ యీ విజ్ఞప్తిలో కోరారు

బండిపాలెం కాంగ్రెసు కార్యకర్తల కృషి

నందిగామ, సెప్టెంబరు 8. బండిపాలెం గ్రామకాంగ్రెసు కార్యకర్తల సహాయముతో పకృజి కాంగ్రెసు కార్యదర్శి రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి కర్మగారలు వరదబాధితుల సహాయార్థము ప్రతియింటికి తిరిగి ధనధాన్యాదులు వసూలు పరిచారు మొత్తం రూ 111 లు జిల్లా కాంగ్రెసు వారికి పంపించినారు

రేపాల సీతారామయ్య వివాహ సందర్భములో శ్రీ శ్రేష్ఠి గారు జగ్గయ్యపేటవలి సహాయనిధికుగ వధూవరులు రూ 21 లు విరాళి మొసంగినారు

తాడిపర్రుగ్రామస్థుల సేవానిరతి

తాడిపర్రు, సెప్టెంబర్ 6. శ్రీ గారపాటి వెంకటసుబ్బారావుగారిలా వ్రాస్తున్నారు:

"తూర్పు గోదావరిజిల్లాలో గోదావరి వరదవల్ల సంభవించిన విపత్తునకు గాను, తణుకుతాలూకా తాడిపర్రు గ్రామములో 17 బస్తాల బియ్యమును రు 150 రొక్కం దండా వేసి కొత్తపేట తాలూకా వార్కి డిమిలి పంచాయితీ ప్రసిడెంటుగారికి 8 బస్తాలనున్నూ, అంకంపాలెం ప్రసిడెంటుగారు, గ్రామ మునసబుగారు, మాజీ ప్రసిడెంటుగార్లకు 14 బస్తాలున్నూ ఆయా గ్రామములోని బీదలకు పంచిపెట వలసినదిగా పంపించియున్నాం రొక్కం 150 లు రాజాలి గ్రామ ప్రసిడెంటుగారు, మునసబుగార్లకు వరదబాధితులకు ఖర్చు పెట్టవలసినదిగా పంపించడమైనది

అంకంపాలెం మాజీ పంచాయతీ అధ్యక్షులు మద్దిపాటి సత్యనారాయణగారు, వరదబాధితులకు సహాయము చేయవలసినదిగా, యీ చుట్టుపట్ట గ్రామాధులలో ప్రచారము చేసి ప్రజలను ప్రోత్సహించుచున్నారు"

పెదవడ్లపూడి పంచాయతీ విరాళం

మంగళగిరి, సెప్టెంబరు 5: పెదవడ్లపూడి పంచాయతీ బోర్డువారు శ్రీ వల్లూరి రామకృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమై గోదావరి వరదబాధితులకు రు 116/-లు విరాళము పంపుటకు తీర్మానించి ఆ మొత్తాన్ని పంపినారు బాగళ్ళ రామకృష్ణయ్యగారు వసూలుపరిచిన రు 50/-లు పంపినారు మంగళగిరి అధికార వర్గమువారు రు 1000/-లు వసూలుపరిచి గుంటూరు యస్ జి ఓ సంఘముద్వారా పంపినారు.

మంగళగిరి శారదా విద్యాలయము మరి యితర విద్యాసంస్థలవారు విరాళములు వసూలుచేసి రు 500/-లు వరదబాధిత సంఘమునకు పంపినారు.

నష్టంవివరాలు అధికార్లకు తెలియచేయమని విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 9 గోదావరి వరదవల కలిగిన నష్టం వివరాలను అధికారులకు తెలియచేస్తూ శిస్తురెమిషనుకు, అప్పులకు దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి దోనేపూడి ధర్మారావుగారు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు (స్వ వి)

2 వేలమందికి అన్నదానం

జీవకారుణ్య సంఘ కృషి

రాజమండ్రి, సెప్టెంబరు 7 గోదావరి వరదబాధితులకు 2000 మందికి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంవారు అన్నదానం చేశారు ఈ అన్నదానమునకు అయిన అన్నిఖర్చులను పట్టణ మునిసిపల్ కౌన్సిలర్ చల్లకం కాఫీ హోటల్ యజమాని అయిన శ్రీ జిల్లా సుబ్బారావుగారు ఇచ్చారు శ్రీ ఉమామార్కండేశ్వరుండప ముఖద్వార ప్రతిష్ఠ సందర్భమున వారు ఈ అన్నదానం చేయించారు.

విజయవాడ ముసలకలా దుస్తుల కంపెనీ యజమాని శ్రీ ముసలకలా మృత్యుంజయగారు, మేనేజరు శ్రీ మాధూరి మహాపండేశ్వరరావుగారి ద్వారా వరదబాధితులకు పంచిపెట్టుటకు శ్రీగౌతమీ జీవకారుణ్య సంఘమునకు 200 బట్టలు పంపించారు

పోడూరు గ్రామస్థుల సహాయం

రాజమండ్రి, సెప్టెంబరు 8 గోదావరి వరదబాధితుల సహాయార్థం శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం సభ్యులు శ్రీ బండారు లక్ష్మీనారాయణ, నాదూబంగారమ్మగార్లు పశ్చాపురం తాలూకా పోడూరు గ్రామంలో తిరిగి శ్రీ రుద్రరాజు సత్యనూర్యనారాయణరాజు వారిసతీమణి పరస్వతిమ్మగార సహాయంవల్ల 2 బస్తాల ధాన్యం, 11 కంచాల బియ్యం, రు 21/-లు రొఖం 50 పాతిబట్టలు సేకరించి సంఘమునకు అప్పగించారని కనకం అప్పలస్వామిగారు వ్రాస్తున్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం

సంయుక్త సభలో విభజన నిర్ణయాలు

మదరాసు, సెప్టెంబరు 11 నిన్న సాయంత్రం పెయింట్ మేరీస్ హాల్లో శ్రీ మాచాని సోమప్పగారి అధ్యక్షతను జరిగిన చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘ సర్వసభ్య సమావేశంలో సంఘమును రెండుగ విభజించే సందర్భమున సహకార సంస్థల రిజిస్ట్రారు ప్రతిపాదనలను దర్శించి ఆంధ్రరాష్ట్రమునకు కొత్త సొసైటీని ఏర్పాటు చేసి పరిశీలరాష్ట్రము, పైనూరులో కలుపనున్న బళ్లారిజిల్లాకు అధికారమును పరిమితం చేస్తూ మదరాసురాష్ట్ర చేనేత సహకార సంఘమును పునర్నిర్మించాలని నిశ్చయించారు

బళ్లారిజిల్లాలోని ప్రయమరీ చేనేత సహకార సంఘములను కేంద్ర చేనేత సహకారసంస్థ ఏర్పడినప్పుడు పైనూరులో కలపాలనికూడ నిశ్చయించారు

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘమును ఏర్పాటు చేసి సెప్టెంబరు 14 వ తేదీ విజయవాడనుండి పని చేయుటకు వీలుగ ఒకటి, రెండు గోజాల్లో రిజిస్టరు చేయాలనికూడ తీర్మానించారు

ఆప్తి, అప్పులు రిజిస్ట్రారు మూడవ వసూలు పరిశీలించి పంపిణీ కావాలనికూడ నిశ్చయించబడింది

గుంతికల్లులోనినహకారస్పిన్నింగ్ మిల్లు ప్రైమరీ కోఆపరేటివు సంఘాలు ఇకనుండు ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘమునకు కొందుతాయి పరిశీలన ప్రాంతాలోని ప్రైమరీ సొసాయిటీలకు వున్న వాటాలను గుంతికల్ మిలుకు ట్రాన్స్ఫర్ చేయబడతాయి

1952-53 సంవత్సరం తాలూకు పరిపాలనా వివేదికను, బైలాలకు సవరణలనుకూడా ఆమోదించారు.

పలువురు సభ్యులు సంఘమునకు శ్రీ పోమప్పగారు చేసిన సేవను కొనియాడారు

సహకార సంస్థల రిజిస్ట్రారు శ్రీ జి సి రయర్ కూడ సమావేశమునకు హాజరయ్యారు

చేనేతపనివారికి యింటిపన్నులు తొలగించాలి

శ్రీకాకుళం, సెప్టెంబరు 6 నిన్నటి దినం శ్రీకాకుళం జిల్లాకలెక్టరు శ్రీ జె యల్ పి గ్రేగ్ గారికి శ్రీకాకుళం జిల్లా చేనేత సంఘం వారితరఫున శ్రీ తూతిక సత్యనారాయణ, టి వంకటేశ్వరరావుగారు, అనేకమంది చేనేత పనివారు వృత్తిలేకను, తిండిలేకను, పనిముట్లుసహా అమ్ముకొని వలసపోవుచున్నారనియు, అటువంటి స్థితిలో ఎంచాయితీబోర్డులలోనూ, మున్సిపాలిటీలలోనూ యింటిపన్నులుకూడా కట్టుకొనలేకపోతున్నారనీ, తిరుపూర్ మున్సిపాలిటీవలె అర్ధసంవత్సరానికి రు 15/-లకు హెచ్చు చెల్లించేవారికి తప్ప, మిగతా బీద చేనేతపనివారల యింటిపన్నులను ఈ జిల్లాలోని పంచాయితీబోర్డులలోనూ, మున్సిపాలిటీలలోనూ తొలగించాలనికోరుచూ వినతిపత్రం సమర్పించారు క్రిందటి యీ విషయం పరిశీలిస్తానని కలక్టరుగారు సమాధానమిచ్చారు. (స్వ వి)

తెనాలి తాలూకాలో చౌకడిపోలు తెరవాలి

తెనాలి, సెప్టెంబర్ 5: తాలూకాలో వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా అధ్వాన్నముగా వున్నదనీ, పనులు లేక వలసలుకూడా పోతున్నారనీ, బియ్యం ధరలు పెరిగిపోయి వనీ, కనక తాలూకా అంతట చౌకడిపోలు పెట్టకొల్పాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ కొల్లిపరలో ఆర్ యేసుదాసుగారి అధ్యక్షతన యిటీవల జరిగిన తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు

లంకభూములు తాత్కాలికంగా కవులు కివ్వాలనీ, పట్టాలు యిచ్చి శాశ్వత పరిష్కారం చేయాలనికూడ కోరారు. తిమకోర్కెలు సాధించుకొనేందుకు సభికులు, సమావేశాల ద్వారా తీవ్రఆందోళన జరపాలని నిరయించారు

రాష్ట్రచెరకు ఉత్పత్తిదారుల ద్వితీయ మహాసభ

విజయవాడ, సెప్టెంబర్ 10 చెరకు పండించే రైతులు సెనుగొర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి అనుసరించదగు భావికార్యక్రమం గురించి సమాలోచనలు జరపడానికి ఈ నెల 20 తేదీన ఉయ్యూరులో ఆంధ్రరాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల ద్వితీయ మహాసభ జరగనుందని వై వి. కృష్ణారావుగారు ప్రకటిస్తారు. దక్షిణ భారత చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడుగ ఇ వి సుందర రెడ్డిగారు ఆసభకు అధ్యక్షత వహిస్తారని తెలియచేస్తూ చెరకు ఉత్పత్తివారులు విరివిగా ఆసభలో పాల్గొనవలెనని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St. Madras

క్రీడారంగం

పార్లమెంట్ సభ్యుల క్రికెట్ పోటీ

ప్రధానిజట్టు 3 వికెట్లకు 220: సర్దార్ మజీతియా సెంచరీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 వరదబాధితుల సహాయార్థం ప్రధాని నిధికి ధనం సేకరించే నిమిత్తం భారతప్రధాని నెహ్రూ, ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ గార్లు ప్రత్యర్థినాయకులుగా ఈవేళ మధ్యాహ్నం ఇక్కడి క్రికెట్ పోటీ ప్రారంభించారు ప్రధాని నెహ్రూజట్టు ఇన్నింగ్సును ప్రారంభించి 2 గంటలలో 3 వికెట నష్టానికి 220 పరుగులను సాధించి టీ వేళకు డిక్లేరు చేసింది ఉపాధ్యక్షునిజట్టు ఆట ముగింపు వేళకు 2 వికెట్లు నష్టానికి 86 పరుగులు చేసింది

ప్రధానిజట్టులో రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సూరిత్ సింగ్ మజీతియా అవుటుకాకుండా 106 పరుగులు సాధించారు. ఈయన ఇదివరకు దక్షిణ ఎంజాల్ క్రికెట్ జట్టులో ఆడుతూ వుండేవారు ఈయన ఈవేళ 14 బౌండరీలు, 5 సిక్సరు కొట్టారు నెహ్రూ జట్టులో మరొక సభ్యుడు ఎం ఆర్ కృష్ణమూర్తి అవుటుకాకుండా 79 పరుగులు చేశారు ఈయన 16 బౌండరీలు కొట్టారు ఉపాధ్యక్షుని జట్టులో వి పి నాయర్ త్వరితత్వరగా 44 పరుగులు చేసి ప్రశంసల నందుకున్నారు

ఆట సరిగా మధ్యాహ్నం 2 గంటలకు పేస్ బౌలర్ పేడియం లో ప్రారంభమయింది 30 వేలమంది ప్రేక్షకులు విచ్చేశారు ప్రధాని నెహ్రూ టాస్‌ను గెలిచి అజిత్ సింగ్, జగన్నాథరావు భోంసలేలను బాటింగ్ చేయటానికి పంపారు కాని వీరు ఉభయులూ త్వరలో నే అవుటయినారు ఈ తరవాత వచ్చిన విశ్వనాథ రెడ్డిగారుకూడ త్వరలో నే అవుటయినారు ఇందులో ఒక వికెటును ఉపాధ్యక్షుని జట్టు బౌలర్ నవనాజ్ తీసుకోగా, మిగిలిన ఇద్దరు రన్ అవుట్ అయినారు ఆతరవాత మజీతియా, కృపవచ్చి అవుటుకాకుండా 164 పరుగులు చేసి, టీ వేళకు స్కోరును 220 చేశారు అప్పుడు జట్టు నాయకుడు నెహ్రూ తమ ఇన్నింగ్స్ ముగిసినటుగా ప్రకటించి ప్రేక్షకుల ప్రశంసల నందుకున్నారు

నెహ్రూ ఫీల్డింగ్ బౌలింగ్

అనంతరం ఉపాధ్యక్షుని జట్టు బాటింగ్ ప్రారంభించింది ప్రధాని నెహ్రూ ఎంతో చలాకీతో ఫీల్డింగ్ చేశాడు మిడ్ ఆఫ్, మిడ్ ఆఫ్, కవర్ పాయింట్ లమంచి ఫీల్డింగ్ చేసి, అందరు ఫీల్డర్ లలో॥ శెర్వరీ అని పించారు

అయితే జవహరం మాత్రం ఆయన బౌలింగ్ కూడా చేసిమావలసినంతవిధి పట్టుపట్టారు తాను బౌల్ చేసి 40 సంలు దాటిందని చెపుతూ, జనులకోరిక తీర్చటానికి చిటచివరి ఓవరు మ బౌల్ చేశారు అప్పుడు బాట్ చేస్తున్నది బాగా ఆరితేరిన హర్జీందర్ అయినప్పటికీ, నెహ్రూ పార్టిసిప్ చేశారంటేనల్ల పాహసం చేయటానికవకాడి ఆటవర్ రను ఊరికనే పోనిచ్చారు. అయితే నెహ్రూ బాటింగుమాత్రం చేయలేదు ఉపాధ్యక్షుని జట్టులో బాలో, నాయర్, ఖర్దీకర్, డా॥ రామచంద్రన్, కె డి మాలవియా, పానవాజ్, దుంగర్పూర్ మహారాజు, పాట్నా మహారాజు, హరిమోహన్, భీవానీసింగ్, గాంధారీ, ఫిరోజ్ గాంధీ, నాదక్ అలిఖాన్, రాధాకృష్ణన్

ఆడనివ్వనందుకు ఆడసభ్యుల అలక

ఈ క్రికెట్ పోటీలో తాముకూడా ఆడేందుకు అవకాశం ఇవ్వలేదని పార్లమెంటు ఆడసభ్యులు అలిగారని సన్నాహాలకమిటీ అధ్యక్షుడు జైపాల్ సింగ్ గారు సెడ్డిక్కడ వెల్లడించారు అందులో ఒకామె ఎట్లాగయినా ఆడనివ్వకపోతారా అన్న ఉద్దేశంతో పేచీ అంతా పేచీకు పాంగుగా వచ్చిందనికూడ ఆయన తెలియచేశారు. ఆమె పేరేమిటో సింగ్ గారు చెప్పలేదు కాని, స్టేట్స్ కౌన్సిల్ సభ్యురాలయిన బీగం విజాజ్ రసూలే ఆమె అని తెలుస్తున్నది

ఆడనివ్వనందుకు ఆశాభంగం చెందినప్పటికీ, టిక్కెట్ల అమ్మకంలో మంచి ఉత్సాహంచూపి వాళ్లు సహకరిస్తున్నారని జైపాల్ సింగ్ ప్రశంసించారు ఈపోటీవల్ల కనీసం లక్షరూపాయలు రాగలవని అందరూ వేయబడుతున్నది

ఆసియా టేబుల్ టెన్నిస్

టోక్యో, సెప్టెంబరు 12 నేడిక్కడ ఆసియా టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలలో పురుషుల సింగిల్సులో భారతి ప్రతినిధులు టి ఎస్. బెనర్జీ, రణధీర్ భండారీ రెండవ రౌండులో నే ఓడిపోయినారు బెనర్జీని జపాన్ ప్రతినిధి జపీఓబే ఓడించగా (14-21, 7-21, 8-21), భండారీని కూడ జపాన్ ప్రతినిధి అయిన సాయిజీయామాగుబీ ఓడించాడు (19-21, 21-16, 21-18, 15-21, 19 21) భండారీ రెండవ, మూడవ గేములను గెలిచాడు కాని, యామాగుబీ తరవాతి విజృంభించి వరుసగా రెండు గేములను గెలిచాడు.

యితర సింగిల్స్ ఫలితాలు- హాంకాంగ్ ప్రతినిధి చుంగ్ చికీ సింగ్ జపాన్ ప్రతినిధికి చికోసుకి పురాహవాను ఓడించాడు సూయెజ్ వాకహోవా (బిట్నాం) కిచిరిలుమనూనూ (జపాన్), కైసకిత్సునోడా (జ), క్వాపాక్ బిన్ (సింగపూర్)ను ఓడించారు

స్త్రీల డబుల్స్ సెమిఫైనల్సులో జపాన్ ప్రతినిధులే ఆడారు టోమినిషిమురా, రైకో ఇషిహారాలు ఫుజికో నాటో, చికోయో యమమూటోలను, ఫుజి ఎసూచీ, కీఇకో వటనాబీలు యోషికోటనాక, షీయుయో వరహారాలను ఓడించారు.

రేడియో

మంగళవారం సెప్టెంబరు15తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 ప్రాతఃకాలం 7 తెలుగువారు॥ 7-15 మద్రాసు (బి) వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగువారు॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నతిపాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 పి శశికళ (గాత్రం) 5 50 చాగంటి గంగరాజు: వయోలిన్ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువారు॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 గీతిమంజరి (బి) 7-45 వాద్యబృందము 8 పి శశికళ (గాత్రం) 8-30 చాగంటి గంగరాజు వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 చిత్రకళ దాసిపుట్టు పూర్వోత్తరాలు

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 ప్రాతఃకాలం 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళమున వా॥ 7-30 కె ఆరావముదిన్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళా మండలి 1-30 గీతిమంజరి (బి) 1 40 హిందీలో వా॥ 1 50 గీతిమంజరి (బి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4-30 పాశ్చాత్య సంగీతం (బి)

సా॥ 5-30 పి సుబ్రహ్మణ్యపిళ్ళై వయోలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-15 ఎస్ అనంతకృష్ణన్ 7 పి లీల (బి) 7-15 తమిళమున వా॥ 7-30 కదిగళ్ కండకవు వలువర్ (తమిళ సంగం) 7-45 తిరువారూర్ ఎం. శ్యామరావు (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీపాఠము 9-30 మద్రాసు (బి) వరకు 10 ఆర్ కిచ్చుమణి వీణ 10 శాస్త్రీయసంగీతం వాద్య బృందం నిర్వహణ కె జయరామయ్యర్, రవ కంకర్.

మద్రాసు (బి)

ఉ॥ 7-55 మద్రాసు (ఎ) వరకు 8 7 తెలుగువారు॥ 7-15 ఎం.ఎల్ వసంతకుమారి (బి) 7-30 మద్రాసు (ఎ) వరకు

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 కొండచిందు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతిమాలిక (బి) 1-50 తెలుగువారు॥ హారంగి నిలయ విద్యాసంఘము 2-15 ఉన్నతిపాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4-30 మద్రాసు (ఎ) వరకు 6-15 సాయంగీతం (బి) 6 తెలుగువారు॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కవి స్వప్నజగత్తు (ప్రపంచం), విశ్వనాథ సత్యనారాయణ, 7-45 మద్రాసు (ఎ) వరకు, 9-15 వంటకాలు (తమిళవాణికి), 9-30 పడమటంగళం వి వి సుబ్రహ్మణ్యం, 10 మద్రాసు (ఎ) వరకు

హైదరాబాదు

ఉ॥ 6-55 ప్రభాతగీతి (బి), 7 తెలుగువారు॥ 7-15 ప్రేమ్, పిళ్లై (గాత్రం), 7-45 గీతిమంజరి (బి), 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8 30 రామకృష్ణకుకా: భిజన్, 8-45 పద్మాకర్ భువా హరిదాస్, 9 రాజమణి, గీత్

మ॥ 12-30 ఘజల్, గీత్ (బి), 12-50 మరాటీలో వా॥ 1 మహిళా సమాజం, 1-45 వీణ (బి), 1-50 తెలుగువారు॥

సా॥ 5-30 మరాటీలో కార్యక్రమం, 6 రాజమణి గీత్ 6-10 స్థానికప్రకటనలు, 6-15 ఎద్మాకరిబువాహదాస్, ఖయాల్ ఎస్ దాక్, 6-30 రామకృష్ణకుకా గీత్, 6-45 గ్రామసీమ ఎల్నాటి వీరచరిత్ర పదం: ఎమ్ పాంబశివరావు, 7 తెలుగువారు॥ 7-15 గ్రామసీమ: మతిమరుపు వాటికి ఎల్ యస్ కాశ్రీ, 7-45 కన్నడమున వా॥ 8 కెట హైదరాబాదు, 8-15 ఆన్ కొపత్తిమలా. కోతిల ఉత్తరాలు, 8-30 రామకృష్ణకుకా, గీత్, 8-30 లోక్ ప్రియగానె (బి), 9 ఆంగ్లమున వా॥ 9 15 ఉర్దూలో వా॥ 9-30 టి. టి సీత (గాత్రం).

గిల్సులో భారతి ప్రతినిధులు టె ఎస్. బెనర్జీ, రణధీర్ భండారీ రెండవ రౌండులో నే ఓడిపోయినారు బెనర్జీని జపాన్ ప్రతినిధి జపీఓబే ఓడించగా (14-21, 7-21, 8-21), భండారీని కూడ జపాన్ ప్రతినిధి అయిన సాయిజీయామాగుబీ ఓడించాడు (19-21, 21-16, 21-18, 15-21, 19 21) భండారీ రెండవ, మూడవ గేములను గెలిచాడు కాని, యామాగుబీ తరవాతి విజృంభించి వరుసగా రెండు గేములను గెలిచాడు.

CBG/12R1

సౌఖ్యమునకు
సూర్యోదయము నుంచి
సూర్యాస్తమయము వరకు

టాల్కమ్ పౌడరు
యవ్వనోత్సాహముతో నుండుటకు
కాశ్మీర్ బొకేటాల్కమ్ పౌడరును ధారాళముగా శరీరము మీద చల్లుడు. అది చమటను పీల్చి, దురద లేకుండాచేసి, మిమ్మలను చల్లగాను, సుగంధపూరితముగాను, రోజంతయు ఉత్సాహముతో నుంచును.

కాశ్మీర్ బొకె
పురుషులు ఆనందించు పరిమళముగలది.
1806 నుంచి కాశ్మీర్ శ్రేష్ఠతకు పేరుగాంచినది.

భారీయెత్తు తగ్గింపురేట్లు, ఒక మాసమే!
15 జ్యా వాటర్